

ఈ ఘటనలను వైసీపీ ఖండించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



హైదరాబాద్‌లోని చట్నీస్ హోటల్‌లో భారీ పేలుడు

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 365 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 శనివారం 21-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం...

### సజ్జనార్ నుంచి మరో అలర్ట్



- సెర్చ్ ఇంజిన్ ర్యాంకింగులను వాడుకుని పెరిగిపోతున్న సైబర్ మోసాలు
- ప్రభుత్వ, బ్యాంకింగ్ వెబ్‌సైట్లను పోలిన నకిలీ సైట్లతో వినియోగదారులకు వల
- వివరాలు నమోదు చేస్తే ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిక
- యూఆర్ఎల్ సరిచూసుకోవాలని, స్పాన్సర్డ్ లింకులపై అప్రమత్తంగా ఉండాలని సూచన

2లో

# మంచి ఫలితాలు సాధించారు

### రేవంత్ రెడ్డి సహా తెలంగాణ నేతలకు ఖర్గే, రాహుల్ గాంధీ ప్రశంసలు

- ఢిల్లీలోని ఖర్గే నివాసంలో సమావేశమైన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు
- భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు తెలిపిన మల్లికార్జున ఖర్గే
- సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటన



"తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం" అని ఖర్గే పేర్కొన్నారు. మిగతా.. 2లో



## విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

### యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టండి

వృద్ధికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది

నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

హైదరాబాద్: ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఈ రంగాల వృద్ధికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు మిగతా.. 2లో

## అంబాజీ ఆలయానికి అనంత్ అంబానీ రూ. 27.5 కోట్ల భారీ విరాళం



గుజరాత్ లో ఉన్న ప్రముఖ అంబాజీ ఆలయం

అన్నదాన కార్యక్రమానికి అనంత్ అంబానీ భారీ

2లో





హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలకు రంగం సిద్ధమైంది. ఈనెల 26వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమాశాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఫిబ్రవరి 28వ తేదీన బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలను 10 నుంచి 15 రోజుల పాట నిర్వహించే యోచనలో ఉంది రేవంత్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం. దీనిలో భాగంగా బడ్జెట్‌కు సంబంధించి ఆర్థిక శాఖ తుది మెరుగులు దిద్దుతోంది. ఆర్థికశాఖ మల్లు భట్టి విక్రమార్క. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ఈనెల 28వ తేదీన అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. గత బడ్జెట్ కంటే ఈసారి కేటాయింపులు భారీగా ఉండే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యంగా సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ఈ బడ్జెట్లో పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది.

# ఇది బాబు భజన..

# అన్నీ తప్పుడు లెక్కలే

### ఏపీ బడ్జెట్‌పై జగన్ విమర్శలు

- ఏపీ బడ్జెట్ అబద్ధాలు, తప్పుడు లెక్కలమయం అని జగన్ విమర్శ
- సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని ప్రభుత్వంపై ఆరోపణ
- రాష్ట్ర ఆదాయం బాబు అండ్ కో జేబుల్లోకి వెళ తోందని ఘాటు వ్యాఖ్యలు
- సొంత ఆదాయాల వృద్ధిలో ఏపీ 22వ స్థానంలో ఉందని వెల్లడి
- నారా లోకేశ్ పైనా తీవ్ర స్థాయిలో జగన్ ధ్వజం





అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ప్రజల బడ్జెట్ కాదని, కేవలం చంద్రబాబు భజన, తప్పుడు లెక్కలతో నిండిన మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. మిగతా.. 2లో

## నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

ఏఐ ఇంపాక్ట్ సదస్సులో కీలక ఒప్పందాలు!



2లో

- ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- ఐబీఎం, ఐఐటీ మద్రాస్, ఎన్విడియా వంటి దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు
- 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీలో నైపుణ్య శిక్షణ





- మే నెల మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తానని వెల్లడి
- పార్టీ పేరులో 'తెలంగాణ' ఉంటుందని స్పష్టీకరణ
- సిద్దిపేట లేదా బోధన్ నుంచి పోటీ చేస్తానని కవిత వెల్లడి

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నామని, మే నెల మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తామని తెలిపారు. మిగతా.. 2లో

### బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ అరెస్ట్...

## ఎప్‌స్టీన్‌తో సంబంధాలే కారణం!



2లో

మాజీ ప్రిన్స్ ఆండ్రూను అరెస్ట్ చేసిన బ్రిటీష్ పోలీసులు

ఎప్‌స్టీన్‌కు రహస్య పత్రాలు పంపారన్న ఆరోపణలు

అధికార దుర్వినియోగం కింద కేసు నమోదు





## త్వరలో మరో డీఎస్సీ ప్రకటిస్తాం

### శాసన సభలో శుభవార్త చెప్పిన నారా లోకేశ్

- సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై చర్చిస్తామన్న మంత్రి
- తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకలతో పోలిస్తే మన వద్ద వేతనాలు అధికంగా ఉన్నాయన్న మంత్రి
- సీజనల్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్న నారా లోకేశ్

హైదరాబాద్: త్వరలో డీఎస్సీని ప్రకటిస్తామని, అలాగే సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై బోర్డు సమావేశంలో చర్చిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మిగతా.. 2లో

## రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి...

## ఏఐ రంగంలో రిలయన్స్ గ్రూప్ సంచలనం



2లో

ఏఐ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టనున్న జియో-రిలయన్స్

వచ్చే ఏడేళ్లలో ఈ భారీ పెట్టుబడిని పెట్టనున్నట్లు ముకేశ్ అంబానీ వెల్లడి

## కర్నూలు క్లస్టర్ వర్సిటీని పూర్తి చేస్తాం

### గౌరు చరితారెడ్డి ప్రశ్నకు లోకేశ్ సమాధానం

- అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలని కోరిన పాణ్యం ఎమ్మెల్యే
- క్లస్టర్ యూనివర్సిటీకి రూ.139 కోట్లు మంజూరు కాగా రూ.55 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడి
- వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేస్తామన్న మంత్రి నారా లోకేశ్



అమరావతి: కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీకి సంబంధించి రూ.139 కోట్లు మంజూరు కాగా, అందులో 'రూసా' పథకం కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశామని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. బ్యాలెన్స్ పనులు వచ్చే విద్యా సంవత్సరంలో పూర్తి చేసేందుకు చర్యలు మిగతా.. 2లో

# నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక పర్యటన చేపట్టనున్నారు. నేడు (ఫిబ్రవరి 20) ఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో ఏఐ ఆధారిత అభివృద్ధికి, యువతకు నైపుణ్య శిక్షణకు మార్గం సుగమం చేసేలా పలు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు (ఎంఓయూలు) చేసుకోనున్నారు. ఈ సదస్సులో భాగంగా ఏపీ ప్రభుత్వం పలు చరిత్రాత్మక ఒప్పందాలకు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ వంటి భవిష్యత్ సాంకేతికతల్లో నైపుణ్యాలు కల్పించేందుకు దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోనుంది. అలాగే, ఏఐ, క్వాంటం టెక్నాలజీలలో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు యూనిసీసీ సంస్థతో కలిసి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ సంస్థతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ కోసం ఐఐటీ మద్రాస్‌తోనూ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకోనుంది. ప్రముఖ టెక్ సంస్థ ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై కూడా ఈ సదస్సులో కీలక ప్రకటన చేయనున్నారు. నేడు ఉదయం 9:30 గంటలకు జరిగే ప్లీనరీ సెషన్‌లో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద, టీసీఎస్ ప్రతినిధులతో కలిసి చంద్రబాబు ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, డబ్ల్యూఈఎఫ్ సీఈఓ బోర్గే బ్రెండేతో కలిసి కృత్రిమ మేధస్సు అంశంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో భాగంగా యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతినిధి బృందంతో పాటు అరామ్కో, అడోబ్, ఆటోడెస్క్ వంటి కంపెనీల అధిపతులతోనూ ముఖ్యమంత్రి విడివిడిగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంపై చర్చలు జరుపుతారు.

### ఈ సాయంత్రం జైపూర్ కు!

కాగా, ఢిల్లీ పర్యటనకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ సాయంత్రం జైపూర్ వెళ్లనున్నారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్, ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ వివాహ వేడుకకు హాజరై, రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం జైపూర్ నుంచి నేరుగా ఢిల్లీకి చేరుకొని ఏఐ సదస్సులో పాల్గొంటారు.

# నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం...

## సజ్జనార్ నుంచి మరో అలర్ట్

హైదరాబాద్: సాంకేతికత పెరిగాక ఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ వంటి సెర్చ్ ఇంజిన్లను ఆశ్రయించడం సాధారణమైంది. అయితే, మనకున్న ఈ అలవాటే ఇప్పుడు సైబర్ నేరగాళ్లకు ఆయుధంగా మారింది. సెర్చ్ ఫలితాల్లో అగ్రస్థానంలో కనిపించినంత మాత్రాన అది అసలైన, సురక్షితమైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే నిలువునా మోసపోయే ప్రమాదం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఆయన సూచించారు.

### మోసగాళ్ల కొత్త ఎత్తుగడ ఇదే

సైబర్ మోసగాళ్లు ఇప్పుడు 'సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్' (ఎస్‌ఈవో) అనే అధునాతన టెక్నిక్‌ను, పెయిడ్ ప్రకటనలను వాడుకుంటున్నారు. బ్యాంకులు, ప్రభుత్వ పోర్టల్స్, ప్రముఖ ఈ-కామర్స్ సంస్థల పేర్లతో అచ్చుగుద్దినట్టు ఉండే నకిలీ 'ఫిషింగ్' వెబ్‌సైట్లను సృష్టిస్తున్నారు. వినియోగదారులు కస్టమర్ కేర్ నంబర్లు, ప్రభుత్వ పథకాలు లేదా ఇతర సేవల కోసం వెతికినప్పుడు, ఈ నకిలీ సైట్లు సెర్చ్ ఫలితాల్లో టాప్‌లో కనిపించేలా చేస్తున్నారు. వీటిపై 'స్పాన్సర్డ్' లేదా 'యాడ్' అని చిన్న అక్షరాలతో ఉంటుంది. వాటిని గమనించకుండా నిజమైన వెబ్‌సైట్ అని భ్రమపడి క్లిక్ చేయగానే మోసం మొదలవుతుంది.

వెబ్‌సైట్ ఓపెన్ అయిన వెంటనే వ్యక్తిగత వివరాలు, లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్‌లు, క్రెడిట్/డెబిట్ కార్డు నంబర్లు, సీవీవీ, ఓటీపీ వంటి అత్యంత సున్నితమైన సమాచారాన్ని నమోదు చేయమని కోరతారు. ఆ వివరాలు వారికి చిక్కగానే క్షణాల్లో మీ బ్యాంకు ఖాతాను ఖాళీ చేస్తారు. కేవలం ఆర్థికంగా నష్టపరచడమే కాకుండా, మీ గుర్తింపు పత్రాలను దొంగిలించి 'ఐడెంటిటీ థెఫ్ట్'కు పాల్పడే ప్రమాదం కూడా ఉంది. అంటే మీ పేరు మీద రుణాలు తీసుకోవడం లేదా ఇతర నేరాలకు పాల్పడటం వంటివి చేయవచ్చు.

### రక్షణ కవచం అప్రమత్తతే

ఈ తరహా మోసాల బారిన పడకుండా ఉండేందుకు పోలీసులు కొన్ని కీలక సూచనలు జారీ చేశారు.

ఏదైనా వెబ్‌సైట్‌ను సందర్శించే ముందు దాని చిరునామా (యూఆర్ఎల్)ను క్షుణ్ణంగా పరిశీలించాలి. అసలు వెబ్‌సైట్ స్పెల్లింగ్‌కు, నకిలీ వెబ్‌సైట్ స్పెల్లింగ్‌కు చిన్న తేడాలుంటాయి. వీలైనంత వరకు సెర్చ్ ఇంజిన్లలో వెతకడం కన్నా, మీకు తెలిసిన అధికారిక వెబ్‌సైట్ చిరునామాను నేరుగా బ్రౌజర్ అడ్రస్ బార్‌లో టైప్ చేసి ఓపెన్ చేయడమే సురక్షితం. సెర్చ్ ఫలితాల్లో 'Sponsored' లేదా 'Ad' అని కనిపించే లింకులపై క్లిక్ చేసేటప్పుడు రెట్టింపు జాగ్రత్త అవసరం. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వస్తే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి కాల్ చేయాలి లేదా cybercrime.gov.in' పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. ఆన్‌లైన్ ప్రపంచంలో మన అప్రమత్తతే మనకు రక్షణ కవచమని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

## అంబాజీ ఆలయానికి అనంత్ అంబానీ

# రూ. 27.5 కోట్ల భారీ విరాళం

ఢిల్లీ: భారతీయ శ్రీమంతులు అంబానీలకు దాతృత్వ గుణం కూడా ఎక్కువే. అంబానీ గ్రూప్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంటుంది. ఆలయాలకు కూడా అంబానీలు పెద్ద ఎత్తున విరాళాలు ఇస్తుంటారు. తాజాగా, ముఖేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ మరోసారి వార్తల్లో నిలిచారు. గుజరాత్ లోని సుప్రసిద్ధ అంబాజీ ఆలయానికి రూ. 27.5 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈ విరాళాన్ని ప్రత్యేకంగా జై అంబే తిథి భోజన్ యోజన కోసం అందించారు. అంబాజీ ఆలయాన్ని సందర్శించే ఏ భక్తుడూ ఆకలితో వెళ్లకూడదనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అనంత్ అంబానీ ప్రకటించారు. ప్రతిరోజూ వేలాది మంది యాత్రికులు ఈ ఆలయానికి వస్తుంటారు. భక్తులకు రోజుకు రెండుసార్లు ఉచితంగా ఆహారాన్ని అందించేందుకు ఈ డబ్బును వినియోగిస్తారు. ట్రస్ట్ అంచనా ప్రకారం రోజుకు భోజన ఖర్చు సుమారు రూ.1.51 లక్షలు అవుతుంది. అనంత్ ఇచ్చిన నిధులతో వచ్చే 5 ఏళ్ల పాటు ఈ అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. నిన్న ప్రారంభమైన భోజన్ యోజనకు తొలి రోజు రూ. 30 కోట్లకు పైగా విరాళాలు అందాయి. ఫిబ్రవరి 18న ప్రారంభమైన యోజనకు మొదటి రోజే విరాళాలు రూ.30 కోట్లు దాటాయి. అందులో అనంత్ ప్రధాన దాత. అహ్మదాబాద్‌కు చెందిన మరో భక్తుడు 35 ప్రత్యేక దినాల భోజన సేవకు రూ.52 లక్షలు ఇచ్చాడు. అన్నదాన కార్యక్రమ ప్రారంభోత్సవంలో అంబాజీ దేవస్థాన్ ట్రస్ట్, జిల్లా అధికారులు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొని ప్రధాన దాతలను సత్కరించారు.

## బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ అరెస్ట్...

# ఎప్‌స్టీన్‌తో సంబంధాలే కారణం!

ఢిల్లీ: బ్రిటన్ రాజకుటుంబంలో మరోసారి పెను కలకలం రేగింది. దివంగత రాణి ఎలిజబెత్-2 రెండో కుమారుడు, ప్రస్తుత రాజు కింగ్ చార్లెస్-III సోదరుడు అయిన మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్‌బాటెన్-విండ్సర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. అమెరికాకు చెందిన లైంగిక నేరస్తుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాల నేపథ్యంలో.. అధికార దుర్వినియోగం ఆరోపణలపై ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఎప్‌స్టీన్‌కు ఆయన పలు కీలక నివేదికలు పంపారని అభియోగాలు ఉన్నాయి. విశేషమేమిటంటే, ఆయన 66వ పుట్టినరోజైన గురువారమే ఈ అరెస్ట్ జరిగింది. ఈస్టర్న్ ఇంగ్లాండ్‌లోని నార్ఫోక్‌లో ఉన్న సాండ్రింగ్‌హామ్ ఎస్టేట్‌లోని తన నివాసంలో ఆండ్రూను అరెస్ట్ చేసినట్లు స్థానిక మీడియా తెలిపింది. థేమ్స్ వ్యాలీ పోలీస్ విభాగం ఒక ప్రకటన విడుదల చేస్తూ, నార్ఫోక్‌కు చెందిన 60 ఏళ్ల వ్యక్తిని అరెస్ట్ చేశామని, అయితే జాతీయ మార్గదర్శకాల ప్రకారం పేరు వెల్లడించడం లేదని పేర్కొంది. కానీ, అరెస్ట్ అయింది ఆండ్రూనేనని బీబీసీ, గార్డియన్ వంటి ప్రముఖ మీడియా సంస్థలు ధృవీకరించాయి. ఆండ్రూ 2010లో బ్రిటన్ వాణిజ్య రాయబారిగా పనిచేసినప్పుడు, జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు అత్యంత రహస్యమైన ప్రభుత్వ వాణిజ్య నివేదికలు, సున్నితమైన పత్రాలు అందించారని ఇటీవల అమెరికా ప్రభుత్వం విడుదల చేసిన ఫైల్స్‌లో ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణల ఆధారంగానే పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. గతంలో ఎప్‌స్టీన్‌తో తన స్నేహం ఒక పొరపాటని అంగీకరించిన ఆండ్రూ, ఎలాంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాల్లో పాల్గొనలేదని గట్టిగా వాదిస్తూ వచ్చారు. బ్రిటన్‌లో 'పబ్లిక్ ఆఫీస్‌లో మిస్‌కండక్ట్' అనేది చాలా తీవ్రమైన నేరం. ఈ కేసులో నేరం రుజువైతే జీవిత ఖైదు వరకు శిక్ష పడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆండ్రూ పోలీసుల కస్టడీలో ఉన్నారు. ఈ అరెస్ట్‌పై రాజకుటుంబం నుంచి గానీ, ఆండ్రూ ప్రతినిధుల నుంచి గానీ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ తాజా పరిణామం బ్రిటన్ రాజకుటుంబం ప్రతిష్ఠను మరోసారి ఇబ్బందుల్లోకి నెట్టింది.

## మంచి ఫలితాలు సాధించారు: రేవంత్ రెడ్డి సహా తెలంగాణ నేతలకు ఖర్గే, రాహుల్ గాంధీ ప్రశంసలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారంటూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, తెలంగాణ కాంగ్రెస్ నాయకులను అభినందించారు. ఢిల్లీలోని ఖర్గే నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, మల్లు భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, నామా నాగేశ్వరరావు ఆయనను కలిశారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ కూడా ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నట్లు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఫలితాలపై రాహుల్ గాంధీ, ఖర్గే అభినందించారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించామని అన్నారు. తెలంగాణకు పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలుచేస్తామని స్పష్టం చేశారు. సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ప్రజా తెలంగాణ లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్లే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు.

# రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి...

# ఏఐ రంగంలో రిలయన్స్ గ్రూప్ సంచలనం

ఢిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో రిలయన్స్ ఇండస్ట్రీస్, జియో కలిసి భారీ అడుగు వేయనున్నాయి. రాబోయే ఏడేళ్లలో ఈ రంగంలో రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ గురువారం ప్రకటించారు. 'ఏఐ ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్'లో ప్రసంగించిన ఆయన, ఈ పెట్టుబడి కేవలం లాభాల కోసం కాదని, దేశ నిర్మాణం కోసం దశాబ్దాల పాటు ఆర్థిక విలువను సృష్టించే మూలధనమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏఐ రంగంలో అతిపెద్ద సమస్య కంప్యూటింగ్ వనరుల కొరత, అధిక ఖర్చు అని అంబానీ అన్నారు. ఈ సవాలును అధిగమించేందుకు 'జియో ఇంటెలిజెన్స్' ద్వారా మూడు కీలక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జామ్‌నగర్‌లో గిగావాట్-స్థాయి ఏఐ-రెడీ డేటా సెంటర్ల నిర్మాణం ప్రారంభించామని, 2026 ద్వితీయార్థంలో 120 మెగావాట్ల సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. రెండోది, తమకున్న గ్రీన్ ఎనర్జీ సామర్థ్యమని, ఆంధ్రప్రదేశ్, కచ్‌లలోని సౌర విద్యుత్ ప్లాంట్ల నుంచి 10 గిగావాట్ల గ్రీన్ పవర్ సిద్ధంగా ఉందని వివరించారు. మూడోది, దేశవ్యాప్తంగా ఎడ్జ్ కంప్యూటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం. దీని ద్వారా సామాన్యులకు సైతం తక్కువ ఖర్చుతో, వేగవంతమైన ఏఐ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అన్ని భారతీయ భాషల్లో ప్రపంచస్థాయి ఏఐ సామర్థ్యాన్ని సాధించడం తమ లక్ష్యమని, ఇది సమ్మిళిత వృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఏఐ ఉద్యోగాలను తీసివేయదని, కొత్తగా నైపుణ్యం గల ఉద్యోగాలను సృష్టిస్తుందని అంబానీ భరోసా ఇచ్చారు. దేశంలోని స్టార్టప్‌లు, ఐఐటీలు, పరిశోధన సంస్థలతో పాటు ప్రపంచంలోని అగ్రశ్రేణి టెక్ కంపెనీలతో కలిసి పనిచేస్తామని, ఏఐ శతాబ్దానికి భారత్‌ను సహ-నిర్మాతగా నిలుపుతామని ఆయన వెల్లడించారు.

# ఇది బాబు భజన.. అన్నీ తప్పుడు లెక్కలే

మొదటి పేజి తరువాయి

తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. "మోసానికి షర్టు, ప్యాంటు వేస్తే అది చంద్రబాబే. అబద్ధానికి రెక్కలు కడితే అది కూడా చంద్రబాబే" అంటూ జగన్ ఘాటు వ్యాఖ్యలతో ప్రసంగాన్ని ప్రారంభించారు. చంద్రబాబు పాలన "పబ్లిసిటీ పీక్.. పర్ఫామెన్స్ వీక్" అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను మూడు బడ్జెట్‌లలోనూ గాలికి వదిలేసి అన్ని వర్గాల ప్రజలను వెన్నుపోటు పొడుస్తున్నారని ఆరోపించారు. ఆర్థిక లెక్కలన్నీ తప్పుల తడకలేనని జగన్ అంకెలతో సహా వివరించారు. 2024-25లో రూ.1.19 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పి, వాస్తవానికి రూ.94,937 కోట్లు మాత్రమే రాబట్టారని తెలిపారు. పది నెలల్లో రాష్ట్ర ఆదాయ వృద్ధి కేవలం 4.25 శాతమేనని పేర్కొన్నారు. కాగ్ రిపోర్ట్ ప్రకారం, దేశంలోని 23 రాష్ట్రాల్లో సొంత ఆదాయాల పురోగతిలో ఏపీ చివరి నుంచి రెండో స్థానంలో (22వ ర్యాంక్) ఉందని, ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో 2026-27 నాటికి ఆదాయం 45% పెరుగుతుందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్లే రాష్ట్ర ఆదాయం 'బాబు అండ్ కో' జేబుల్లోకి వెళ్తోందని, "దోచుకో.. దాచుకో.. పంచుకో" అనే విధానం అమలవుతోందని జగన్ ఆరోపించారు. అప్పుల వివరాలను బడ్జెట్‌లో చూపించకపోవడం పారదర్శకత లేకపోవడానికి నిదర్శనమన్నారు. మహిళలకు రూ.1,500, నిరుద్యోగ భృతి వంటి హామీలకు నిధుల కేటాయింపు ఏదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజల డబ్బుతో కొలంబో, ఢిల్లీ అంటూ విమానాల్లో తిరుగుతూ క్రికెట్ మ్యాచ్ లు చూస్తూ, స్టేడియాల్లో జల్సాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. "రాత్రికి కొలంబోలో ఉంటాడు, మరుసటి రోజు ఉదయం విజయవాడలో ఉంటాడు... సాయంత్రానికి ఢిల్లీ వెళతాడు... అంతా ప్రైవేటు విమానాలే. దేశంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలా జల్సాలు చేయడం ఎక్కడైనా ఉందా? చంద్రబాబుకు ఒక విమానం, లోకేశ్ కు ఒక విమానం, పవన్ కల్యాణ్ కు ఓ విమానం... అందరూ గాల్లోనే ఉంటారు. క్రికెట్ మ్యాచ్ చూడాలంటే కొలంబోనే వెళ్లాలా... టీవీలో చూస్తే కనపడదా... నేను కూడా టీవీలోనే చూశాను" అంటూ జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

# విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

హైదరాబాద్: ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఈ రంగాల వృద్ధికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సచివాలయంలో సంక్షేమ శాఖలు, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయీస్, రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్ శాఖల వారీ సమీక్షల్లో పాల్గొన్నారు. నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సంక్షేమ శాఖలకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు వేగవంతంగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్ భవనాలపైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యుత్ శాఖ ముఖ్యకార్యదర్శితో సమావేశమై నిర్ణయం తీసుకోవాలని గురుకుల సొసైటీ అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నందున, జిల్లా అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి తనిఖీలు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్‌ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడంతో భవిష్యత్‌లో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని, దీంతో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. వరి స్థానంలో పామాయిల్, పప్పుధాన్యాలు సాగు చేస్తూ, పంట నిల్వ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈసారి బడ్జెట్‌లో బీసీలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి, ఆర్థికావృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని మంత్రి పొన్నం ప్ర భాకర్ సూచించారు. త్వరలోనే ఆర్టీసీలో ప్రయాణించే మహిళలకు మహా లక్ష్మి కార్డులను అందిస్తామన్నారు.

# కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు

మొదటి పేజి తరువాయి

తమ పార్టీ పేరులో 'తెలంగాణ' ఉంటుందని స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదా బోధన్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అవకాశం ఉందని అన్నారు. అయితే సిద్దిపేట మొదటి ప్రాధాన్యత అన్నారు. హైదరాబాద్‌లోని జాగృతి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వ సంస్థగా మార్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంతో బస్సుల ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని, దీంతో ఉద్యోగులపై పని ఒత్తిడి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే బస్ బాడీ బిల్డింగ్ యూనిట్‌ను కర్ణాటకలోని దావణగెరెకు తరలించి అన్యాయం చేశారని అన్నారు. స్వయంగా మహిళలే అసలు ఉచిత బస్సు పథకం ఎందుకు పెట్టారని ప్రశ్నిస్తున్నారని కవిత తెలిపారు. ఉచిత బస్సుల కారణంగా మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిందని, అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. మహిళలతో పాటు వికలాంగులకు కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో కార్మికులు 52 రోజుల పాటు సమ్మె చేస్తే యూనియన్లను రద్దు చేశారని ఆరోపించారు. కానీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని అన్నారు. అధికారంలోకి వస్తే యూనియన్లను తిరిగి ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మాటను ఇప్పటి వరకు నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్ల కోసం ఈ నెల 24న తలపెట్టిన చలో సెక్రటేరియట్‌కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు.

# త్వరలో మరో డీఎస్సీ ప్రకటిస్తాం

హైదరాబాద్: త్వరలో డీఎస్సీని ప్రకటిస్తామని, అలాగే సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై బోర్డు సమావేశంలో చర్చిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసన సభలో ఎమ్మెల్యేలు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.

### ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు సమావేశంలో చర్చిస్తాం

సమగ్రశిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డీటీపీ ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి జీతాల పెంపుదలపై వచ్చే ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు సమావేశంలో చర్చిస్తామని, కేంద్రంతోను కూడా సంప్రదిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. శాసనసభలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడకుదిటి ఈశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డీటీపీ ఆపరేటర్ల జీతాలు దక్షిణ భారతంలోని తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే ఏపీలోనే అత్యధికంగా ఉన్నాయని అన్నారు. గతంలో 3 నెలలకోసారి జీతాలు ఇవ్వగా, ప్రస్తుతం ప్రతినెలా ఒకటో తేదీన వారికి జీతాలు చెల్లిస్తున్నట్లు చెప్పారు. సమగ్ర శిక్ష అనేది సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ అని, ఇందులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వెల్లడించారు. అందువల్ల ఏ నిర్ణయం తీసుకున్నా కేంద్రప్రభుత్వ ఆమోదంతోనే తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

### సీజన్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటాం

కర్నూలు జిల్లాలో సీజనల్ హాస్టళ్లు పెంచాలన్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి చేసిన విజ్ఞప్తిపై మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, కర్నూలు జిల్లాలో అవసరమైన మేర నూటికి నూరు శాతం సీజనల్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఆలూరు, ఆదోని, మంత్రాలయంలో పర్యటించినపుడు ఆ ప్రాంతం ఎంత వెనుకబడి ఉందో ప్రత్యక్షంగా చూశానని అన్నారు. నంద్యాల, కర్నూలు పార్లమెంటు నడుమ ఎంతో వ్యత్యాసం కనిపించిందని తెలిపారు. నిన్న జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో కర్నూలు పార్లమెంటు పరిధిలో వస్తున్న పరిశ్రమలకు అదనపు ఇన్సెంటివ్స్ ము కూడా ప్రజాప్రభుత్వం ఆమోదించిందని వెల్లడించారు. ఆ ప్రాంతంలో పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని అన్నారు. గత ఏడాది జరిగిన డీఎస్సీలో కూడా కర్నూలు జిల్లాకు ఎక్కువ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ టీచర్ - స్టూడెంట్ రేషియో అక్కడ తక్కువగా ఉందని అన్నారు. త్వరలో మరో డీఎస్సీ ప్రకటించబోతున్నామని శుభవార్త చెప్పారు. అందులో కర్నూలు పార్లమెంటుపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తామని, ఆ ప్రాంతంలో మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి లోకేశ్ చెప్పారు.

# కర్నూలు క్లస్టర్ వర్సిటీని పూర్తి చేస్తాం

మొదటి పేజి తరువాయి

విద్యా సంవత్సరంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శాసనసభలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, క్లస్టర్ యూనివర్సిటీలో పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.74.5 కోట్లు అవసరమని తెలిపారు. ఏ కార్యక్రమం చేసినా క్లస్టర్ బేస్ అప్రోచ్ తో అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. ఇందుకోసం వర్టికల్ - హారిజంటల్ ఇంటిగ్రేషన్ చేపట్టాల్సి ఉందని అన్నారు. అవసరమైన ఎకో సిస్టమ్ ను అక్కడ క్రియేట్ చేయాల్సి ఉందని వెల్లడించారు. కర్నూలు పార్లమెంటు పరిధిలో కూటమి ప్రభుత్వం వచ్చాక పెద్దఎత్తున పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా స్పెషలైజేషన్ పై దృష్టి సారించడానికి కర్నూలులో క్లస్టర్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంతకుముందు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కర్నూలులో సిల్వర్ జూబ్లీ, కేవీఆర్ ఉమెన్స్ డిగ్రీ కాలేజి ఫర్ ఉమెన్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలను ఒకే గూటి కిందకు తెచ్చి క్లస్టర్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని అన్నారు.

# బాల్క సుమన్ ను 200 కి.మీ. దూరంలో ఉన్న జైలుకు తరలించడం అన్యాయం: హరీశ్ రావు

హైదరాబాద్: ఆదిలాబాద్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో మాజీ మంత్రి హరీశ్ రావు ములాఖత్ అయ్యారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. క్యాతనపల్లిలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మండిపడ్డారు. "ప్రజలు ఇచ్చిన తీర్పును కాదని బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో మహిళల పట్ల కాంగ్రెస్ నేతలు అసభ్యకరంగా ప్రవర్తించారు. మంత్రి వివేక్ సైతం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. కాంగ్రెస్ కౌన్సిలర్లు మద్యం మత్తులో బీఆర్ఎస్ మహిళా కౌన్సిలర్లను అగౌరవపరిచారు. అయినా పోలీసులు చోద్యం చూశారు. బాల్క సుమన్‌ను సమీప జైల్లో పెట్టకుండా 200 కి.మీ దూరంలో ఉన్న ఆదిలాబాద్ జైలుకు తరలించడం అన్యాయం" అని హరీశ్ మండిపడ్డారు.

# ప్రజల ఆస్తుల రక్షణ కోసం నిర్మించాలి

హైదరాబాద్: ప్రజల ఆస్తుల రక్షణ కోసం నిర్మించాల్సిన ప్రభుత్వ వ్యవస్థలను గత ప్రభుత్వంలోని పెద్దలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలను కొల్లగొట్టిన చలాన్ల కుంభకోణంపై జరిగిన ఉన్నత స్థాయి విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకుని ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఉన్నతాధికారులను ఆదేశించారు. సచివాలయంలోని తన చాంబర్‌లో రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్‌కుమార్, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంతు, చలాన్ల కుంభకోణంపై నియమించిన కమిటీ సభ్యులు మంద మకరంద్, సింధుశర్మ, సంపత్, సుభాషిణి, శరత్‌కుమార్‌లు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా కమిటీ రూపొందించిన నివేదిక, ఇందుకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పొంగులేటి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కుంభకోణం కేవలం సాంకేతికపరమైన లోపమే కాదని, వ్యవస్థీకృత వైఫల్యమన్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన ఎమురినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానవ ప్రమేయంతో తప్పులు చేసేలా ధరణి పోర్టల్‌ను రూపొందించారని ఆరోపించారు. భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదమైన భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలీట్ చేశారని తెలిపారు. అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని, కోడ్ ఆడిట్ కూడా నిర్వహించలేదని ఫోరెన్సిక్ ఆడిట్‌లో వెల్లడైందని చెప్పారు.

# హెరిటేజ్, ఇందాపూర్ డెయిరీ.. అసలు రహస్యమిది

తాడేపల్లి: హెరిటేజ్, ఇందాపూర్ డెయిరీ నెయ్యి సరఫరాపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు అధికారంలో ఉండగా టీటీడీ నెయ్యి వ్యవహారాల్లోకి ఇందాపూర్ డెయిరీ ఎంటర్ అయ్యిందని తెలిపారు. గతంలో కేజీ నెయ్యి రూ.320కి అమ్మిన ఇందాపూర్ డెయిరీ ఇప్పుడు కేజీ నెయ్యి రూ.650కి అమ్ముతోందన్నారు. భోలే బాబా అసలు పేరు హర్ష్ ఫ్రెష్ డెయిరీ అని చెప్పుకొచ్చారు. అన్నీ బాబు హయాంలోనే జరిగితే వైఎస్సార్‌సీపీకి ఏం సంబంధం? అని ప్రశ్నించారు. 2014 నుంచి చూస్తే వీరి బండారం బయటపడుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాడేపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ..'ఇందాపూర్ డెయిరీని 2026, ఫిబ్రవరి 10 వరకు హెరిటేజ్‌కు మ్యానిఫ్యాక్చరింగ్ సంస్థగా చూపించారు. ఈ గుట్టు బయటకు రాగానే హెరిటేజ్ వెబ్‌సైట్ నుంచి 2026 ఫిబ్రవరి 15న కోమ్యానిఫ్యాక్చరింగ్‌గా చూపించారు. అలాగే, ఫిబ్రవరి 14న హెరిటేజ్ ఫుడ్స్ హెడ్ రాజీనామా చేశాడు. 2015లో రూ.278కే ఇందాపూర్ డెయిరీ నెయ్యి సరఫరా చేసింది. 2015లో చంద్రబాబు అధికారంలో ఉండగా టీటీడీ నెయ్యి వ్యవహారాల్లోకి ఇందాపూర్ డెయిరీ ఎంటర్ అయ్యింది. ల్యాబ్ రిపోర్డులు నెగిటివ్‌గా రావడంతో 2016లో ఇందాపూర్ డెయిరీ డిస్‌క్వాలిఫై అయ్యింది. అంటే దాని అర్థం కల్తీ జరిగిందనేగా?. డిస్ క్వాలిఫై అయిన మూడు నెలల్లోనే 2016 ఏప్రిల్ 26న ఇందాపూర్‌కు మళ్లీ అర్హత కల్పించారు. 2018 నవంబర్ 27న ఇందాపూర్‌కు టెండర్ దక్కింది. కేజీ నెయ్యి రూ.321కే ఆర్డర్ వేశారని వెల్లడించారు. 2024లో చంద్రబాబు అధికారంలోకి రాగానే మళ్లీ చక్రం తిప్పారు. ఇందాపూర్‌కు మళ్లీ 2025 డిసెంబర్ 16న టెండర్ ఖరారైంది. గతంలో కేజీ నెయ్యి రూ.320కి అమ్మిన ఇందాపూర్ డెయిరీ ఇప్పుడు కేజీ నెయ్యి రూ.658కి అమ్ముతోంది. కేంద్ర ఆధీనంలోని ల్యాబ్ రిపోర్టులతో నెయ్యి టెండర్లు టీటీడీకి రావాలి. ఇది మొదటి నుంచి టీటీడీకి ఉన్న సంప్రదాయం. భోలే బాబా అసలు పేరు హర్ష్ ఫ్రెష్ డెయిరీ. 2018 జూన్ 26న భోలే బాబుకు టెక్నికల్ క్వాలిఫికేషన్ ఇస్తూ బాబు హయాంలో టీటీడీ బోర్డు తీర్మానం చేసింది. స్వయంగా భోలేబాబా ప్లాంట్‌ను పరిశీలించినట్టు టెక్నికల్ క్వాలిఫైడ్‌గా నిర్ధారించినట్టు టీటీడీ తీర్మానం చేసింది. 2018 మార్చి 6న 82వేల కేజీల నెయ్యి సరఫరా చేయడానికి చంద్రబాబు హయాంలోనే ఆర్డర్ చేశారు. హెరిటేజ్‌తో భాగస్వామ్యం ఉన్నట్టు భోలేబాబా తెలిపింది. చంద్రబాబు హయాంలోనే టెండర్లు ఖరారయ్యాయి. చంద్రబాబు హయాంలోనే నెయ్యి సరఫరా అయ్యింది. చంద్రబాబు హయాంలోనే ట్యాంకర్లు రిజెక్ట్ అయ్యాయి. రిజెక్ట్ అయిన ట్యాంకర్లు బాబు హయాంలోనే టీటీడీకి వచ్చాయి. అన్నీ బాబు హయాంలోనే జరిగితే వైఎస్సార్‌సీపీకి ఏం సంబంధం?. వీరి హయాంలో దొరికిన, వీరితోనే వ్యాపార సంబంధం ఉన్న వీరిని గంపగుత్తిగా వైఎస్సార్‌సీపీకి ఎలా ముడిపెడతారు?. 2014 నుంచి చూస్తే వీరి బండారం బయటపడుతుంది. అన్ని కనెక్షన్లు చంద్రబాబువైపు ఉంటే మాకేం సంబంధం?. అందుకే హెరిటేజ్‌పై శాసన మండలిలో చర్చ జరగనివ్వడం లేదు. చంద్రబాబు హయాంలోనే తప్పు జరిగింది.ఇదంతా చంద్రబాబు హయాంలోనే జరిగింది. అబద్ధాలు, మోసాలతో దేవుడితో చంద్రబాబు చెలగాడమాడారు' అని చెప్పుకొచ్చారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం పదవీకాలం పూర్తికావస్తున్న తరుణంలో, ఇచ్చిన హామీల అమలుకు రాబోయే బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీల అమలుకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లోనైనా చిత్తశుద్ధి చూపాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటి అమలును పూర్తిగా పక్కన పెట్టిందని కేటీఆర్ తన లేఖలో విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 95 శాతం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. గత రెండు బడ్జెట్లలోనూ హామీల అమలుకు అవసరమైన కేటాయింపులు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో 2026-27 బడ్జెట్‌లో అయినా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, యువత, రైతుల కోసం ఇచ్చిన హామీల మేరకు భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓపిక నశిస్తోందని, వారిని ఇకపై వేచి చూసేలా చేయవద్దని సూచించారు. కేవలం గ్యారెంటీలే కాకుండా, ఎన్నికలకు ముందు వివిధ డిక్లరేషన్ల రూపంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ఇచ్చిన వాగ్దానాలను కూడా ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కేటీఆర్ కోరారు. గత రెండేళ్లుగా ఆయా వర్గాలకు చెల్లించాల్సిన నిధులు, బకాయిలను ఈ బడ్జెట్‌లో చేర్చి వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని గుర్తుచేశారు. ఒకవేళ ఈ బడ్జెట్‌లో కూడా హామీల అమలుకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా 'మోసకారి కాంగ్రెస్'ను ప్రజల పక్షాన ఎక్కడికక్కడ నిలదీస్తాం అని కేటీఆర్ తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ సమాజం ఇంకెంతమాత్రం ఓపికపట్టే స్థితిలో లేదని, ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తామని తన లేఖలో స్పష్టం చేశారు.

## ఈ ఘటనలను వైసీపీ ఖండించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది

ఢిల్లీలో జరుగుతున్న గ్లోబల్ ఏఐ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలిపిన నేపథ్యంలో నరసరావుపేట టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నాయకుల ప్రవర్తన దేశ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉందని ఆయన ఆరోపించారు. ప్రపంచ టెక్ దిగ్గజాలు, నాయకులు హాజరైన కీలక సదస్సులో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు అవమానకరంగా ప్రవర్తించారని, ఇది భారత్‌ను అంతర్జాతీయ వేదికపై నవ్వులపాలు చేసిందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లోని చట్నీస్ హోటల్‌లో భారీ పేలుడు

హైదరాబాద్ నగరంలోని ఓ హోటల్లో భారీ పేలుడు సంభవించింది. అధిక వేడి కారణంగా ఇడ్లీ స్టీమర్ పేలిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఎల్బీనగర్‌లోని ఆర్కేపురం చట్నీస్ హోటల్‌లో మధ్యాహ్నం పేలుడు జరిగింది. ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు చోటు చోసుకోవడంతో హోటల్ సిబ్బంది, కస్టమర్లు బయటకు పరుగు తీశారు. ఈ ఘటనలో ముగ్గురు సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు, హైడ్రా సిబ్బంది, బాంబు స్క్వాడ్ బృందాలు కిచెన్‌ను పరిశీలించాయి.

## నూతన చౌక ధరల దుకాణం మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేసిన గ్రామస్....





**రాజపేట ఫిబ్రవరి 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని మల్ల గూడెం గ్రామంలో నూతన చౌకధర్ల దుకాణం మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ జన్నపల్లి బాలరాజు రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం నాడు జిల్లా కలెక్టరు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ ను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో 500 జనాభా ఉన్నప్పటికీ ప్రభుత్వ చౌక ధరల దుకాణం లేకపోవడంతో సమీపంలోని పాముకుంట గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లి తెచ్చుకోవడానికి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామం నుంచి ప్రయాణించడానికి సరైన రోడ్డు మార్గం లేక, ఇతర సమస్యల కోసం వెళ్లాలంటే ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణాతితం అని అన్నారు. వెంటనే నూతన రేషన్ షాప్ మంజూరు చేసి, ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు సమస్య పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు సిహెచ్ అంజిరెడ్డి, జి మల్లేష్, రాజు, బ్రహ్మ, నరసయ్య, ఐలయ్య, ఉపేందర్, కనకయ్య, నాగరాజు, లక్ష్మి, జహంగీర్, కవిత, సాయిలు, రెడ్డెబోయిన రాజు, నీల రాములు, జహంగీర్, గొడుగు బ్రహ్మయ్య, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ



**ఆలేరు ఫిబ్రవరి 20.(అఖండభూమి న్యూస్):** ఈ యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ కవితల కుమారుడు, కిషోర్ యాదవ్ వివాహం పర్ణికతో శుక్రవారం నాడు జరిగింది. ఈ వివాహ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం దాసాన వెంకట రమణ (రమణ స్వామి) కుమారుడు రోహిత్ కుమార్ వివాహం పల్లవితో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. తదనంతరం హైదరాబాదులోని ఉప్పల్ కు చెందిన గొరిగే బిక్షపతి మరణించిన విషయం తెలుసుకున్న ఆయన హుటాహుతిన బిక్షపతి నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం ఘనంగా నవాబ్‌పేట్ మండలంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు





**నవా పేట్. ఫిబ్రవరి 20. అఖండ భూమి న్యూస్ :** నవాబ్‌పేట్ మండలంలోని కరూర్, కొండాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ప్రతి ఇంటిని పరిశీలించి కుటుంబ సభ్యులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. స్వంత ఇంటి కలను నిజం చేయడం ద్వారా కుటుంబాల ఆర్థిక, సామాజిక స్థితి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందేలా పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల లేని వారికి ప్రాధాన్యం ఇస్తూ నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కూడా అభివృద్ధి చెందుతున్నాయని, తాగునీరు, విద్యుత్, రహదారుల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం అందించిన ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని విస్మరిస్తూ, రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతోంది

మాజీ ఎమ్మెల్యే గొంగిడి ఆరోపణ....







**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 20.(అఖండభూమి న్యూస్):** భారతదేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మరిస్తూ, బెదిరింపు రాజకీయాల పాల్పడుతున్నారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆరోపించారు. శుక్రవారం నాడు వ్ యాదాద్రి భువనగిరి యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ప్రలోభాలకు గురిచేసి, కోతి నుండి విరమంపజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్నికల అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలలో తమ పార్టీకి చెందిన కౌన్సిలర్ పై అధికార పార్టీకి చెందిన నాయకులు బెదిరింపులకు పాల్పడి, ఓటు వేయించుకోవడం దురదృష్టకరమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా తిరుగుతుంటే, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం రాజ్యాంగాన్ని విస్మరించడం దేనికి సంకేతాలో చెప్పాలనే డిమాండ్ చేశారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వాసం రమేష్ కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. తథనంతరం గుండాల మండలంలోని వెల్మజాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాధవ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆమె మాధవ రెడ్డి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, వధూవరుల కుటుంబ సభ్యులు, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు.

# తాడ్వాయిలో హుండీ చోరీ కేసు చేదించిన పోలీసులు

- పెట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తతతో నిందితుడు అరెస్ట్.

- వివరాలు వెల్లడించిన తాడ్వాయి ఎస్ఐ వై. నరేష్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20. (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడ్వాయి గ్రామంలో ఉన్న శబరీ మాత ఆశ్రమానికి ఎదురుగా ఉన్న కొండపై గల హనుమాన్ దేవాలయంలో జరిగిన హుండీ చోరీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. గురువారం ఉదయం సుమారు 04.00 గంటల సమయంలో తాడ్వాయి గ్రామంలోని శబరీ మాత ఆశ్రమానికి ఎదురుగా ఉన్న కొండపై గల హనుమాన్ దేవాలయంలో చోరీ ఘటనపై పూజారి శ్రీ శీతారాందాస్ త్యాగి , తాను బుధవారం రాత్రి దేవాలయాన్ని తాళం వేసి మరుసటి రోజుగురువారం ఉదయం దేవాలయాన్ని తెరవడానికి వెళ్లగా, దేవాలయం ముందు ఉన్న ఇనుప హుండీ తాళం పగులగొట్టి ఉన్నదని, అందులో ఉన్న కొంత నగదును దొంగిలించారని ఇచ్చిన ఫిర్యాదుపై తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించారు. కేసు వివరాల్లోకెళ్తే: శుక్రవారం ఉదయం హోం గార్డ్ బాలాజీ మరియు పోలీస్ కానిస్టేబుల్ అనిల్ పెట్రోలింగ్ విధుల్లో భాగంగా తాడ్వాయి గ్రామ పరిధిలో గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండటం గమనించి వెంటనే వెంబడించి పట్టుకున్నారు. విచారణలో అతను పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పాటు అతని షర్ట్‌పై తాజాగా ఉన్న కలర్ గుర్తించడం వల్ల మరింత అనుమానం కలిగింది. అతనిని పోలీస్ స్టేషన్‌కు తరలించి సాంకేతిక ఆధారాలతో పరిశీలించగా, అతని పేరు గోడండ్ల పావులు, రాంపూర్ గ్రామం, లింగంపేట మండలానికి చెందినవాడని గుర్తించారు. తదుపరి విచారణలో, తాడ్వాయి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో 18/19.02.2026 రాత్రి హుండీ చోరీ చేసినట్లు మరియు మళ్లీ చోరీ చేయడానికి వచ్చిన సమయంలో పోలీసులకు పట్టుబడ్డట్లు ఒప్పుకున్నాడు. అలాగే నిందితుడు గతంలో ఎల్లారెడ్డి మరియు నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు దేవాలయ హుండీ చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు తేలింది. ఇటీవల తేది 28.01.2026న పాత కేసులో బెయిల్‌పై విడుదలైనట్లు కూడా విచారణలో వెల్లడైంది.

**అరెస్ట్ స్వాధీనం:** నిందితుడు గోడండ్ల పావులను అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి క్రింది వస్తువులను స్వాధీనం చేసుకున్నారు

దొంగతనానికి ఉపయోగించిన ఐరన్ రాడు పగులగొట్టిన హుండీ తాళం.

రూ. 200/- నగదు కలర్ మరకలు ఉన్న షర్ట్ పెట్రోలింగ్ విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించి, నిందితుడిని వెంటనే పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన హోం గార్డ్ బాలాజీ మరియు పోలీస్ కానిస్టేబుల్ అనిల్ ని జిల్లా ఎస్పీ అభినందించినట్లు తాడ్వాయి ఎస్ఐ నరేష్ తెలిపారు.

# యువతలోని సామర్థ్యాన్ని వెలికితీసే సాధనం క్రీడలే

రాష్ట్ర స్థాయి సీఎం కప్--2025 పోటీలకు శ్రీకారం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపు







**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్ ):** యువతలో దాగి ఉన్న అపార ప్రతిభను వెలికితీసే శక్తి క్రీడలకే ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా మైదానంలోని ఇండోర్ స్టేడియంలో 2వ ఎడిషన్ రాష్ట్ర స్థాయి సీఎం కప్--2025 పోటీలు (బాక్సింగ్, నెట్‌బాల్) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడా జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే పరిమితం కావని, అవి మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమయపాలన వంటి విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే యువత క్రీడాస్ఫూర్తిని అలవరచుకోవాలని సూచించారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని చెప్పారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్--2025 పోటీలు యువ క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే విశిష్ట వేదికగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన శిక్షణ, మౌలిక వసతులు, ప్రోత్సాహం లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా రంగంలో ముందంజలో నిలిచేలా అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆధునిక సదుపాయాలతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. క్రీడాకారులకు అవసరమైన మైదానాలు, ఇండోర్ స్టేడియాలు, శిక్షణా కేంద్రాలు, కోచ్‌లు, ప్రోత్సాహక పథకాలు అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. క్రీడలు యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక క్రీడను అలవాటు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మహబూబ్‌నగర్ జిల్లాలో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలు నిర్వహించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ జి. మమత శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కార్పోరేటర్లు ఉమర్ కొత్వాల్, సిబి శ్రీపూజి, టి. రమేష్ బాబు, నాయకులు సిజె బెనహర్, గోపాల్ యాదవ్, డివైఎస్ఓ శ్రీనివాస్, క్రీడా అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొనగా, స్టేడియం అంతా క్రీడాస్ఫూర్తితో కళకళలాడింది. ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య పోటీలు ప్రారంభమయ్యాయి.

# మహిళల, బాలల రక్షణ చట్టాలపై విస్తృత అవగాహన సదస్సు









**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 20. (అఖండ భూమి న్యూస్ ) :** మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ కళాశాల(టాబ్‌శీఅశీఎశీబం)లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినుల్లో చట్టాలపై స్పష్టమైన అవగాహన పెంపొందించి, తమ హక్కులను తెలుసుకొని సమాజంలో ధైర్యంగా ముందుకు సాగాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల వర్గాలు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ జిల్లా న్యాయ సేవా సంస్థ న్యాయమూర్తి ఇందిరా హాజరై ప్రసంగించారు. మహిళల రక్షణకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలపై సవివరంగా వివరిస్తూ, కుటుంబాలలో మహిళలపై జరిగే అన్యాయాలు, శారీరక--మానసిక వేధింపులు, వరకట్న దురాచారాల నేపథ్యంలో చట్టాలు మహిళలకు రక్షణ కవచంలా నిలుస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా భారతీయ దండన నియమావళిలోని 498ఏ నిబంధనను ప్రస్తావిస్తూ, భర్తలు లేదా అత్తమామల చేత మహిళలపై జరిగే క్రూరత్వం, వరకట్న వేధింపులపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ నిబంధన ఉన్నదని తెలిపారు. బాధితులు భయపడకుండా న్యాయ పరిరక్షణ కోసం ముందుకు రావాలని సూచించారు. అలాగే పదెనిమిది సంవత్సరాల లోపు బాలబాలికలను లైంగిక దుర్వినియోగం నుండి రక్షించేందుకు అమలులో ఉన్న బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టంపై సమగ్రంగా వివరించారు. పిల్లల హక్కులు, రక్షణ చర్యలు, దోషులకు విధించే శిక్షలు వంటి అంశాలను తెలియజేస్తూ, బాలల భద్రత ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. దండన సంబంధ చట్టాలు, పౌర సంబంధ చట్టాల మధ్య తేడాలను వివరించి, ప్రతి పౌరుడికి చట్టాలపై కనీస అవగాహన అవసరమని పేర్కొన్నారు. విద్యార్థినులు చదువుతో పాటు న్యాయ జ్ఞానం కూడా సంపాదించుకొని సమాజంలో అన్యాయాలకు తలొగ్గకుండా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "పిడికెడు బియ్యం" సేకరణ కార్యక్రమంలో కూడా న్యాయమూర్తి పాల్గొన్నారు. విద్యార్థినులు స్వచ్ఛందంగా సేకరించిన బియ్యాన్ని అనాథాశ్రమానికి అందజేశారు. సేవాభావాన్ని పెంపొందించేలా ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సదస్సులో వృక్షశాస్త్ర విభాగాధిపతి మరియు కళాశాల ఉప ప్రధానాచార్యులు అమీనా ముంతాజ్ జహాన్, పద్మా అనురాధ, సమన్వయకర్త శ్రీదేవి, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎం. మద్దిలేటి ఇమ్మానుయేల్, జాతీయ సేవా పథకం బాధ్యులు మార్కండేయులు, కాలమ్మ, వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు సుధీర్ కుమార్, త్రివేణి, స్వాతి రాణి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థినులు హాజరై సదస్సును ఆసక్తిగా వీక్షించారు. మహిళల భద్రత, బాలల రక్షణ అంశాలపై సమగ్ర అవగాహన కల్పించిన ఈ సదస్సు విద్యార్థినుల్లో చట్టపరమైన చైతన్యాన్ని పెంపొందించిందని కళాశాల వర్గాలు పేర్కొన్నారు.

# ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పంటల సాగుతో రైతులకు అధిక దిగుబడును

ఆయిల్ ఫాం ప్లాంటేషన్ పై రైతులకు అవగాహన కల్పించాలి:.

ఆయిల్ ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి..

రైతులు ఈ పంటల సాగు తో లాభాలు పొంది ఆనందంగా జీవించాలి..

పచ్చని పొలాలతో కళకళలాడాలి..

వ్యవసాయ శాఖ మంత్రి

తుమ్మల నాగేశ్వరరావు..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పాల్వంచ శివారులో వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫాం మాస్ ప్లాంటేషన్ మొక్కలను హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా , శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లతో కలసి మొక్కలు నాటారు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రైతు సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను కూడా సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ మిషన్ వంటనూనెలు -- ఆయిల్ పామ్ (ఎన్ ఎం ఈ ఓ ఓపి ) పథకం కింద ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న పామాయిల్ మిల్ ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు గెలలను కొనుగోలు చేసి, 14 రోజుల్లోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచంలో అత్యధికంగా వంటనూనెల దిగుబడిని ఇచ్చే పంటలలో ఆయిల్ పామ్ ప్రధానమైనదని సంవత్సరానికి హెక్టారుకు 4 నుండి 6 మెట్రిక్ టన్నుల (మీ) నూనె దిగుబడిని ఇచ్చే ఈ పంట, ప్రపంచ వంటనూనెల ఉత్పత్తిలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జాతీయ మిషన్ వంటనూనెలు -- ఆయిల్ పామ్ (ఎన్‌ఎంఈఓ-ఓపి) పథకాన్ని పురస్కరించుకుని, కేంద్ర వ్యవసాయ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరస్పర సమన్వయంతో ఉద్యానశాఖ ద్వారా కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోందన్నారు. ఈ క్రమంలో బహుళజాతి సంస్థ హిందుస్థాన్ అన్లివర్ లిమిటెడ్ (హెచ్ యు ఎల్)కు జిల్లాలో ఆయిల్ పామ్ తోటల అభివృద్ధి బాధ్యతలు అప్పగించడం జరిగిందని, ఆయిల్ పామ్ చట్టం -- 1993 ద్వారా రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోబడినవి. జిల్లాకు కేటాయించిన కంపెనీ నర్సరీలను అభివృద్ధి చేసి రైతులకు నాణ్యమైన మొక్కలు సరఫరా చేయడంతో పాటు సాంకేతిక సలహాలు అందిస్తుంది. అదేవిధంగా జిల్లాలో పామాయిల్ మిల్‌ను ఏర్పాటు చేసి, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతుల వద్ద నుండి ఆయిల్ పామ్ గెలలను కొనుగోలు చేసి, 14 రోజులలోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయబడుతుంది. వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఎన్.ఎం.ఇఓ-ఓపి పథకం క్రింద ప్రభుత్వం మొదటి నాలుగు సంవత్సరాల కాలానికి ఎకరాకు గరిష్టంగా రూ. 50,918 వరకు (పథకం నిబంధనల ప్రకారం) రాయితీ అందిస్తుంది. ఈ రాయితీ మొక్కలు, ఎరువులు, అంతరపంటసాగు , సాగు పరికరాల ఏర్పాటు కోసం అందించబడుతుంది. మొక్కల కోసం రైతు తన వాటాగా ఒక్క మొక్కకు రూ. 20 చెల్లించవలసి ఉంటుంది. బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) పరికరాల ఏర్పాటు కోసం కూడా పథకం మార్గదర్శకాల ప్రకారం రైతు వాటా చెల్లించాలి. హెచ్ యు ఎల్ సంస్థ ప్రత్యేక పథకం కింద, ఎన్ ఎం ఈ ఓ-ఓపి పథకానికి అదనంగా రైతులను ప్రోత్సహించేందుకు ఎకరాకు రూ. 5,000/- ఒకేసారి డ్రిప్ ఇరిగేషన్ మద్దతు అందించబడుతుంది. ఈ మొత్తం నేరుగా డ్రిప్ ఇరిగేషన్ సంస్థకు చెల్లించబడుతుందనీ ఆయిల్ పామ్ సాగుకు దాదాపు అన్ని రకాల నేలలు అనుకూలం. అయితే నీటి వసతి తప్పనిసరి. నీరు నిల్వ ఉండని, అధిక సేంద్రియ పదార్థం కలిగి నీరు సులభంగా జొరబడే నేలలు ఉత్తమం. ఉదజని సూచిక (పి హెచ్) 6.5 నుండి 7.5 మధ్య ఉండడం అనుకూలమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలను వివరించి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వినియోగించుకొని ఆదాయం పెంచుకోవాలని ఈ కార్యక్రమాన్ని హిందుస్థాన్ అన్లివర్ లిమిటెడ్- ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంగా అత్యధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా అనేక ఉత్పత్తులు తయారు చేసే ప్రముఖ సంస్థ హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్‌కు కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రైతులు ఆర్థికంగా బలపడేలా కంపెనీ పూర్తి సహకారం అందించాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయం అందించే పంటగా మారుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ మిషన్ వంటనూనెలు -- ఆయిల్ పామ్ (ఎన్‌ఎంఈఓ-ఓపి) పథకం ద్వారా అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు అధికారులు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తారని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాల్వంచ మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన నేలలు, నీటి వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని అన్నారు. జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న హిందుస్థాన్ అన్లివర్ లిమిటెడ్ రైతులకు నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సలహాలు అందించడంతో పాటు గెలల కొనుగోలులో పారదర్శకత పాటించాలని సూచించారు. ఆయిల్ ఫాం పై రైతులు మాట్లాడుతూ తమ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మధుమోహన్, తాసిల్దార్, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి నేరాల నియంత్రణలో రాజీ లేదు

## వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ స్నేహ మెహ్రా సమీక్షా సమావేశం





**వికారాబాద్. ఫిబ్రవరి 20. (అఖండ భూమి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ అధ్యక్షతన పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్‌లో ఉన్న కేసులు, నమోదైన కేసుల పురోగతిపై ఆమె సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ ముందుగా ప్రతి పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తులో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా వేగవంతంగా విచారణ పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సీరియస్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఆధారాలతో కూడిన దర్యాప్తు జరిపి కోర్టులో బలమైన చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ఆస్తి నేరాలు వంటి అంశాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలను తగ్గించే దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు. నేర నియంత్రణలో ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించాలని సూచించారు. ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడమే లక్ష్యమని, అయితే నేరస్తుల విషయంలో మాత్రం చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు. మానవతా దృక్పథంతో పని చేస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలన్నారు. ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించి శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ పడవద్దని సూచించారు. ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల సమయంలో పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకు అధికారులను అభినందించారు. భవిష్యత్తులో కూడా టీమ్‌వర్క్‌తో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, డీసీఆర్‌బీ డీఎస్పీ జానయ్య, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మరణశీ లేని మనిషి బింగి అశోక్ కుమార్

## నేత్రదానంతో ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగులు

**బెల్లంపల్లి ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బాబు క్యాంపు బస్తికి చెందిన విశ్రాంత సింగరేణి ఉద్యోగి బింగి అశోక్ కుమార్(63) సంవత్సరాలు మరణించగా వారి కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానం చేయడానికి ముందుకు రావడంతో సదశయా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సీ హెచ్. లింగమూర్తి సహకారంతో ఎల్.వీ. ప్రసాద్ ఐ బ్యాంక్ సిబ్బంది ప్రదీప్ నేత్రాలని స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ..బింగి అశోక్ కుమార్ కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలో ఉన్న భార్య బింగి రాజ కుమారి, కుమారులు బింగి శ్రావణ్ కుమార్, సంతోష్ కుమార్,తల్లి బింగి వెంకమ్మ, సోదరుడు బింగి మల్లేష్ లు నేత్ర దానం ద్వారా ఇద్దరి అందులకి చూపునివ్వాలని నేత్ర దానానికి ముందుకు రావడం అభినందనీయం అని వారి స్ఫూర్తితో ప్రజలందరు మరణించిన తరువాత నేత్ర, అవయవ,శరీరాలు కాల్చి బూడిద అయి వృధా కాకుండా దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని నేత్రదానం చేసినపుడు మరణించిన తరువాత ఎనిమిది గంటల లోపు మరణించిన వ్యక్తి యొక్క కళ్లలోని కార్నియా పొరని మాత్రమే సేకరిస్తారని నేత్ర దానం ద్వారా ఇద్దరు అందులకి చూపు ప్రసాదించి వారి ద్వారా మరణించిన ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.వ్యక్తి బ్రెయిన్ డెడ్ అయినప్పుడు వారి అవయవాలు దానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో అవయవాలు అవసరం ఉన్న ఎనిమిది మంది ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని అలాగే శరీర దానం ద్వారా పార్థివ దేహాన్ని వైద్య కళాశాల కి అందించి కొన్ని వేల వైద్య విద్యార్థుల బోధనకు ఉపయోగపడి ప్రజల వైద్య చికిత్సకి ఉపయోగపడే అవకాశం ఉందని, ప్రజలందరూ అపోహలు వీడి నేత్ర, అవయవ,శరీర దానానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. నేత్రదానం అనంతరం కుటుంబ సభ్యులకు ఎల్.వీ.ప్రసాద్ ఐ బ్యాంక్ వారి నేత్ర దాన సర్టిఫికెట్ ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నీలి కృష్ణ, సామాజిక కార్యకర్త గజేల్లి మోహన్, జనహిత సేవా సమితి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల రమాదేవి,ప్రధాన కార్యదర్శి ఇప్ప



రవి,కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్ అలాగే కుటుంబ సభ్యులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ కాంప్లెక్స్ సమావేశం విజయవంతం

## మూడో తరగతి విద్యార్థుల ప్రాథమిక విద్యా నైపుణ్యాలపై సమగ్ర చర్చ

**గండీడ్. ఫిబ్రవరి 20. (అఖండ భూమి న్యూస్) :** మహబూబ్ నగర్ జిల్లాలోని గండీడ్ మండలం పరిధిలో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ తొలి రోజు సమావేశం గురువారం విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలల యాభై శాతం మంది ఉపాధ్యాయులు హాజరై విద్యా అంశాలపై విస్తృతంగా చర్చించారు. పాఠశాలల వారీగా నిర్వహించిన ప్రాథమిక చదవు--లెక్కల సాధన పరీక్షల మొదటి, రెండవ నమూనా పరీక్షల ఫలితాలను సమీక్షించారు. విద్యార్థుల సాధన స్థాయిని పరిశీలిస్తూ లోపాలను గుర్తించి వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మూడో తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న ప్రాథమిక సాధన అర్హత పరీక్షకు వారిని సమగ్రంగా సిద్ధం చేయాలని మండల విద్యాధికారి



రుద్రారం జనార్ధన్ సూచించారు. ప్రతి విద్యార్థి చదవు, వ్రాత, లెక్కలలో కనీస నైపుణ్యాలు సాధించేలా కృషి చేయాలని ఆయన అన్నారు. అలాగే అనుసూచిత జాతి, అనుసూచిత తెగలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రీ--మెట్రిక్ విద్యాసహాయ వేతనాలకు తప్పనిసరిగా దరఖాస్తు చేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అర్హులైన ఒక్క విద్యార్థి కూడా అవకాశాన్ని కోల్పోకూడదని, ఇందుకు పాఠశాలల స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థుల హాజరు శాతం పెంపు, బోధనలో నాణ్యతా ప్రమాణాల సాధన, సమయపాలన వంటి అంశాలపై కూడా చర్చించారు. సమావేశంలో ఆర్పీలు కుర్మయ్య, మహిపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, సంజీవ్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొని తమ సూచనలు అందించారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కిషన్, లక్ష్మణ్, శ్రీనివాస్, అంగడి అరుణదేవి, భారతి, మంజుల తదితరులు పాల్గొన్నారు. అలాగే పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, టీజీయూఎస్ మండల అధ్యక్షులు రవీందర్, సీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మయ్యతో పాటు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సమన్వయకర్తలు హాజరయ్యారు.

# కొమ్మిరెడ్డిపల్లిలో రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల వైభవం

## భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం గ్రామ ఐక్యతకు ప్రతీకగా ఉత్సవాలు

**గండీడ్. ఫిబ్రవరి 20. (అఖండ భూమి న్యూస్ ) :** గండీడ్ మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ దేవతగా వెలసిన రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈసారి కూడా భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం ఎంతో ఆర్భాటంగా నిర్వహించే ఈ ఉత్సవాలకు గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆలయ పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఉత్సవాల తొలి రోజున ప్రత్యేక పూజలు, మహాభిషేకాలు, అర్చనలు నిర్వహించి అమ్మవారిని పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు రాత్రి వరకు కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణం విద్యుద్దీపాలతో కాంతులీనుతూ భక్తులతో కళకళలాడుతోంది. మంగళవాయిద్యాల నినాదాలు, భజన గోషలు గ్రామమంతా మార్మోగించాయి. మహిళలు బోనాలు సమర్పిస్తూ, కొలాటాలు ఆడుతూ అమ్మవారిపై తమ విశ్వాసాన్ని చాటుకున్నారు. ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తూ కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్నారు. యువత భజన మండళ్లను ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక గీతాలతో ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా



నిలిచారు. సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు, హారతులు భక్తులను ఆకట్టుకున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా తాగునీరు, ప్రసాదం పంపిణీ, కూర్చునే ఏర్పాట్లు వంటి సౌకర్యాలను గ్రామ పెద్దలు సమకూర్చారు. శాంతిభద్రతల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేపట్టారు. గ్రామ పెద్దలు, యువకులు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉత్సవాల విజయవంతానికి కృషి చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించారు. ఈ బ్రహ్మోత్సవాలు గ్రామ ఐక్యతకు



ప్రతీకగా నిలుస్తున్నాయని, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రతి ఏటా మరింత వైభవంగా నిర్వహిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. అమ్మవారి కృపతో గ్రామంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత ఆంజనేయులు, ఉప సర్పంచ్ జంగల్ల భీమయ్య, ఆలయ అర్చకులు సదాశివ, గ్రామ పెద్దలు మాల కాడి వెంకటయ్య, జంగల్ల వెంకటయ్య, వార్డు సభ్యురాలు బోయిని సుమిత్ర, యువకులు రాములు, విజయ్ కుమార్, కేశవులు, కుర్మయ్య, భీమయ్య, కృష్ణమోహన్, ముది బాబు, వెంకటయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మహిళలకు పెన్షన్ల పెంపుకు ముహూర్తం ఖరారు



**ఆలేరు ఫిబ్రవరి 20. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు పెన్షన్లను పెంచుతామని ఇచ్చిన హామీ అమలు దిశగా ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి కతరత్తు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఆయన నాటి నుండి ఇచ్చిన హామీల అమలు మేరకు పథకాలను అందిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న పథకాల అమలు కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని విశ్వాసనీయ సమాచారం. మహిళలకు ప్రస్తుతం అందిస్తున్న 2,500 రూపాయల పెన్షన్ను పెంచి, 4000 రూపాయలు అందించేందుకు తీసుకోవలసిన విధివిధానాలను ప్రారంభించారు. ఈ మేరకు ఫిబ్రవరి 28న శాసనసభలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ లో ప్రకటన దిశగా చర్చలు సాగుతున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి 26 నుండి ప్రారంభం కాలున్నాయి. 27వ వార్షిక బడ్జెట్ను ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో చర్చ జరగనుంది. ఈసారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. బడ్జెట్ రూపకల్పనపై ప్రభుత్వం కసరత్తును ఇప్పటికే ముమ్మరం చేసింది. ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ఉచిత బడ్జెట్ సమావేశాలను సైతం పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో పట్టి విక్రమార్క సమీక్ష సమావేశాలను నిర్వహించారు. బడ్జెట్లో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు విశ్వాసనీయ సమాచారం. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, గోపజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలు కోసం భారీగా నిధులను కేటాయించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల క్రితం ఇచ్చిన పెండింగ్ హామీల అమలు దిశగా కసరత్తు చేపట్టింది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ఎన్నికలలో మించిన హామీ మేరకు 18 ఏళ్లు నెల మహిళలకు నెలకు 2500 రూపాయలు, ప్రస్తుతం అందిస్తున్న పెన్షన్ 4వేలకు పెంచుతూ ప్రకటన చేసే అవకాశాలు స్పష్టంగా అగుపిస్తున్నాయి. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దుస్థితి సాధించింది. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఫిబ్రవరి 23న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఏపీ నెట్ సమావేశం జరగనున్నది. ఈ సమావేశంలో బడ్జెట్ సమావేశాలపై అధికారిక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సంక్రాంతి సమయంలోనే ఈ రెండు పదకాల అమలుపై ప్రకటన ఉంటుందని అందరు భావించారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆలస్యం అయ్యిందని తెలుస్తోంది. త్వరలోనే జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలతో మూడు కార్పోరేషన్లుగా విభజించిన గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరగనున్నాయి. సంక్షేమంతో పాటు పెండింగ్ హామీలు అమలుపై బడ్జెట్లో ప్రకటన చేసేందుకు కసరత్తు జరుగుతుంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ పైన చాలు రెండు మూడు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, రాజకీయంగాను ఆసక్తి నెలకొంది.

# ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ మొక్కలు నాటిన వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఆయిల్ ఫాం ప్లాంటేషన్ ప్రోగ్రామ్ లో భాగంగా కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంకు విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను పూల మొక్క అందించి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర. అనంతరం ఆయిల్ ఫాం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకాన్ని ఎన్నికల భరోసాగా మార్చుకున్న ప్రభుత్వం

## మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య ఆరోపణ....



**ఆలేరు ఫిబ్రవరి 20. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పంట సహాయం కోసం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఎన్నికల భరోసా పథకంగా మార్చి, రైతాంగాన్ని మోసం చేస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో రైతాంగానికి సకాలంలో ఇవ్వకుండా మోసం చేసిన ప్రభుత్వం, మరో మరో రైతులను నయవంచనకు గురి చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోణంలో ఆలోచించకుండా, రైతాంగానికి అవసరమైన రీతిలో పనిచేయాలని సూచించారు. లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.... ఈ సందర్భంగా విద్యార్థినులు క్యాండిల్ లైట్ నిర్వహించి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# నందికొట్కూరు పట్టణ ప్రజలకు హెచ్చరిక..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్)** నందికొట్కూరు మున్సిపాలిటీ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణ ప్రజలకు తెలియజేయడం ఏమనగా..!!నందికొట్కూరు పట్టణ వ్యాపార యజమానులకు మరియు పట్టణ ప్రజలకు నందికొట్కూరు మునిసిపల్ కమీషనర్ అని మున్సిపాలిటీ సంభందించిన ఇంటి పన్నులు,కుళాయి పన్నులు,షాప్ ట్రేడ్ లైసెన్స్ డబ్బులు కట్టాలి.అని లేకుంటే మీ షాప్ ముపిస్తాము మీకు ఫైన్ పడుతుంది.అని రాంగ్ కాల్స్ వస్తున్నాయి.కావున పట్టణ ప్రజలు,వ్యాపార యాజమాన్యం అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు.ఎవరైనా మున్సిపాలిటీ పన్నులు కట్టవలసిన వారు మునిసిపల్ ఆఫీసు లోని కౌంటర్ దగ్గర వచ్చి డబ్బులు చెల్లించి రసీదు పొందగలరాని తెలిపారు.సైబర్ నేరగాళ్లు తప్పుడు రాంగ్ కాల్స్ చేస్తున్నారు.కావున నందికొట్కూరు పట్టణ ప్రజలు ఎవరు రాంగ్ కాల్స్ వస్తే నమ్మవద్దు అని ఎవరైనా చేస్తే పోలీస్ వారికీ అలాగే మాకు దృష్టికి కూడా తెలపగలరు.అని నందికొట్కూరు మునిసిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి తెలిపారు.

# జాతీయ రహదారి నిర్మాణంలో ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలి

## సారవంతమైన వ్యవసాయ భూములు కాపాడాలి....

## ఢిల్లీలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** రైతుల ప్రయోజనాల దృష్ట్యా.. ఢిల్లీలో 'నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్' కి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ తో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. కాకినాడ జిల్లాలో రామవరం - తాళ్ళూరు గ్రామాల మధ్య ప్రతిపాదించిన బైపాస్ రోడ్డు (10.45 కి.మీ)ను పునఃసమీక్షించాలని, ఇప్పటికే పలుమార్లు భూసేకరణలో పోలవరం కాలువకు, పురుషోత్తపట్నం పైప్ లైన్, పుష్కర కాలువకు, విశాఖ విస్కో పైప్ లైన్, పెట్రోలు డీజిల్ పైప్ లైన్, హై టెన్షన్ విద్యుత్ టవర్ల వల్ల వందలాది ఎకరాలు సారవంతమైన భూమిని కొల్పోయిన కొన్ని వందల రైతుల కుటుంబాల నిరాశ్రయులయ్యారని మళ్లీ ఇప్పుడు 154.93 ఎకరాల సారవంతమైన ఎక్వేర్ చేయడం వల్ల సారవంతమైన వ్యవసాయ భూములు కోల్పోతారని ఈ గ్రామాలలో బైపాస్ బదులు పాత ఫ్లేవర్లు బ్రిడ్జి తీసి స్తంభాలతో కూడిన ఎలిమినేటెడ్ ఫ్లైఓవర్లు ఏర్పాటు చేసి రైతులకు జీవనోపాధి కల్పించాలని వినతి పత్రం సమర్పించి విజ్ఞప్తి చేయటం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర పౌర విమానాయాన శాఖా మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు కూడా కలిసి ఈ సమస్యపై వినతిపత్రం అందజేయగా ఆయన కేంద్ర మంత్రి నితిన్ గత్కారికి వివరించి సమస్య పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కలియుగ ప్రత్యక్ష దైవంవెంకటేశ్వర స్వామి వారిని అవమానించి అపచారం చేసిన వైసీపీ ఎమ్మెల్యేలపై ఢిల్లీలో మండిపడ్డ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఢిల్లీలో ఎంపీ సానా సతీష్ కార్యాలయంలో జగంపేట ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో వైసిపి వారు చేసిన అపచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. శాసన మండలి సమావేశాల్లో వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని కాళ్ళు జోళ్ళు తో తీసుకొచ్చి అపచారం చేయడమే కాకుండా బడ్జెట్ సమావేశాల్లో తమ తప్పును తప్పుదోవ పట్టించడానికి వారు చేసిన కార్యక్రమం ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. ముఖ్యంగా శాసన సభ సమావేశాల్లో పాల్గొనకుండా పారిపోతున్నారని గతంలో శాసనసభలో బిజెపి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఒక్కరే ఉండి శాసనసభలో ఎలా వ్యవహరించారు ఒక్కసారి గుర్తు ఎరగాలని మీరు 11 మంది ఉన్నారని 11 మంది వచ్చి 11 నిమిషాలు మాత్రమే ఉండి పారిపోతున్నారు అని శాసనసభలో బడ్జెట్ పై మీ సూచనలు సలహాలు ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని దొంగే దొంగ అన్నట్టుగా మీ వ్యవహారం కొనసాగుతుందని కుటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ వెంకటేశ్వర స్వామి పై ఎంతో భక్తిశ్రద్ధలు కలవారని ఆ స్వామి కృపాకటాక్షాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల వ్యవహారంలో అజమాయిషి చేయటం కానీ తప్పులు జరిగిన ఉపేక్షించే వ్యక్తి కాదని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. మీకు ఏమైనా సమయం ఉంటే దీనిపై ప్రత్యేక చర్చకు సిద్ధం కావాలని జ్యోతుల నెహ్రూ సవాల్ విసిరారు.

# వడ్డెమానులో వైభవంగా మారెమ్మ,సుంకుల పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ మారెమ్మ సహిత సుంకుల,పరమేశ్వరి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ,వైభవంగా నిర్వహించారు.ఉదయం 9:50 గంటలకు మేషలగ్న శుభ పుష్కరాంశంలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం గ్రామ పెద్దలు పోచా.నాగిరెడ్డి,మాజీ సర్పంచులు కట్టా.సత్యంరెడ్డి,కేశవరెడ్డి,నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ముందుగా అమ్మవార్లకు ప్రదోష పూజలు,మండప అవాహన పూజలు,వాస్తు పూజలు,నవగ్రహ యోగిని మండప దేవతల అవాహన,అగ్ని ప్రతిష్ఠాపన,తీర్థ ప్రసాదాలు,వేద ఆశీర్వచనాలు తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం శ్రీశ్రీశ్రీ మారెమ్మ సహిత సుంకుల పరమేశ్వరి,రేణుక ఎల్లమ్మ అమ్మవార్లను బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై.మణికంఠ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ భక్తులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో గ్రామ ప్రజలు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామ పెద్దలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.విగ్రహ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై మణికంఠ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అఖిలభారత యాదవ మహాసభ పల్నాడు జిల్లా యువజన అధ్యక్షులుగా జక్కుల కృష్ణ యాదవ్



**మాచవరం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** అఖిలభారత యాదవ మహాసభ మల్నాడు జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా మాచవరం మండలం రేగులగడ్డ గ్రామానికి చెందిన జక్కుల కృష్ణ యాదవ్ ఎంపికయ్యారు. విజయవాడ గాంధీనగర్ నందు గల ప్రెస్ క్లబ్లో నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత యాదవ మహాసభ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు చింక నారాయణ యాదవ్ కృష్ణ యాదవ్ కు నియామక పత్రాన్ని అందజేశారు అనంతరం నూతన పలనాడు జిల్లా యువజన సంఘం అధ్యక్షులు జక్కుల కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అఖిలభారత యాదవ మహాసభ యువజన అధ్యక్ష పదవి ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందన్నారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిలభారత యాదవ మహాసభ ఉన్నతి కోసం తనవంతు కృషి చేస్తానని యాదవ జాతి అభివృద్ధి కోసం ,హక్కుల కోసం , వారి అధికారం కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు. సమస్త జీవన రంగాలన్నింటిలోనూ యాదవ జాతి ఉన్నతమైన స్థానమని కృష్ణ అన్నారు .తనకు ఇచ్చిన ఈ పదవిని త్రికరణ శుద్ధిగా తుది శ్వాస వరకు బాధ్యతగా నా వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తామని ఆత్మ సాక్షిగా జక్కుల కృష్ణ ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమాలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు ఆలా అనంతరామయ్య పల్నాడు జిల్లా అధ్యక్షుడు బాంబోతుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు అభినందనలు తెలిపారు

# నందికొట్కూరులో ఘనంగా గుంపుల వారి పెండ్లి సందడి వేడుకలు..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో శాంతి టాకీస్ దగ్గర కే.జీ.ఎన్ గార్డెన్ లో గుంపుల.శ్రీనివాస్ మరియు సహస్ర వారి వివాహ వేడుకలు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో అతిధులుగా నందికొట్కూరు మాల మహానాడు తాలూకా అధ్యక్షులు పబ్బతి.శివప్రసాద్ నందికొట్కూరు మాల మహానాడు తాలూకా ఉపాధ్యక్షులు నల్లమల.పుల్లన్న నందికొట్కూరు మాల మహానాడు నాయకులు పాలమర్రి.నాగేంద్ర పాలమరి.నాగరాజు పగిద్యాల సీనియర్ పాత్రికేయులు గుంపుల.వెంకటేశ్వర్లు టి.డి.పి నాయకులు బండి.జయరాజు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి

సిడిపిఓ హేమలత భాస్కర్



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం సిడిపిఓ హేమలత భాస్కర్ ఎర్రగొండపాలెం పట్టణంలోని అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. పడమటి బజార్ అంగన్వాడి కేంద్రం బీసీ సెంటర్ ఆమె రికార్డులను ఆహార సరుకుల నిలువలను తనిఖీ చేసి మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం పెడుతున్నారా లేదా అని పరిశీలించారు. స్థానికంగా ఉన్న పిల్లల తల్లులతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్ననాటి నుంచి పిల్లలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా బలమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె తెలిపారు. గ్రామాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం అంగన్వాడి కార్యకర్త షేక్ షంషాద్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఎత్తులు బరువులు చూసి కార్యకర్తకు తగు సూచనలు ఇచ్చారు.

# నేటినుండి దేవవరంపాడు నేటి వెంకన్న స్వామి తిరుణాల వేడుకలు



**మాచవరం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** పిడుగురాళ్ల పట్టణ సమీపంలోని దేవరం పాడు లో వేంచేసి ఉన్న మచ్చ అవతార నేతి వెంకన్న స్వామి తిరునాళ్ల మహోత్సవ వేడుకలు శనివారం నుండి ప్రారంభమవుతాయని దేవస్థాన కమిటీ తెలిపారుల ఐదు శనివారాలపాటు తిరునాళ్ల వేడుకలు జరుగుతాయి అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలకుండా దేవస్థానం కమిటీ ప్రత్యేక ఏర్పాటు చేశారు అలాగే పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో నుండి శనివారం ప్రత్యేక స్పెషల్ సర్వీసులు కూడా ఏర్పాటు చేశామని ఆర్టీసీ డిఎం తెలిపారు. అలాగే మొదటి వారంలో స్వామివారి కల్యాణ వేడుకలు నిర్వహిస్తారని దేవస్థాన ప్రాంగణంలో దంపతుల సమేతంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు కూడా జరుగుతాయన్నారు ఈ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుంటారు దేవరం పాడు కొండపై వెలసిన నేటి వెంకన్న స్వామి ఎంతో మహిమగల దేవుడని భక్తుల నమ్మకం

# శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా చదవాలి




**జి.మాడుగుల, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని ఏటిడబ్ల్యువో నాగ శిరీష సూచించారు. జి.మాడుగుల ఆశ్రమ పాఠశాల--2లో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన వందరోజుల కార్యాచరణ ప్రణాళికను తూచా తప్పకుండా అమలు చేయాలని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో దృష్టి సారించాలని ఆమె అన్నారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతిరోజూ పునఃశ్చరణకు సమయం కేటాయించి, ఉపాధ్యాయుల సూచనలను పాటించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని పేర్కొంటూ, తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాబురావు, స్థానిక ప్రధానోపాధ్యాయుడు ప్రదీప్ చంద్ర, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దత్తత విద్యార్థినికి పుట్టినరోజు వేడుకలు

మండల విద్యాశాఖాధికారి పి. ఆంజనేయులు




**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థినులు --- తేజస్విని, హర్షిణి మరియు శివరంజని బాయి లను గత సంవత్సరం దత్తత తీసుకుని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా, వారి విద్యాజీవితం కుంటుపడకుండా అన్ని విధాలా సహకారం అందిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి పి. ఆంజనేయులు తెలిపారు సాధారణంగా విద్యార్థులకు తల్లిదండ్రులు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం, కొత్త దుస్తులు ఇవ్వడం, నిత్యావసరాలు తీర్చడం వంటి బాధ్యతలు చేపడతారు. అయితే ఈ ముగ్గురు విద్యార్థినులకు తల్లిదండ్రులు లేకపోవడం వల్ల ప్రేమాభిమానాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, వారి భవిష్యత్తు దెబ్బతినకూడదనే సంకల్పంతో వారిని దత్తత తీసుకున్నట్లు ఎంఈఓ పేర్కొన్నారు. తేజస్విని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నేడు కేజీబీవీ ప్రిన్సిపాల్ తిరుమల దేవి అధ్యక్షతన జరిగిన 9వ తరగతి విద్యార్థిని కుమారి తేజస్విని పుట్టినరోజు వేడుకలను ఎంఈఓ గారు స్వయంగా దగ్గరుండి నిర్వహించారు. చిన్నారికి కొత్త దుస్తులు అందజేసి, కేక్ కట్ చేయించి, ఆశీర్వదించారు. విద్యార్థినులందరికీ స్వీట్లు పంచి ఆనందాన్ని పంచారు. గత సంవత్సరం నుండి ఈ ముగ్గురు విద్యార్థినులకు నిత్యావసర వస్తువులు, విద్యా సామగ్రి నిరంతరం అందజేస్తూ వారికి మానసిక ధైర్యం నింపుతున్నారు. ఎంఈఓ గారి సందేశం "పిల్లలు తల్లిదండ్రులు లేరని బాధపడకుండా, మంచి లక్ష్యాలు పెట్టుకుని ఉన్నత ఆశయాలతో చదివి సమాజానికి ఉపయోగపడే ఉన్నత పౌరులుగా ఎదగాలి. వారి ఎదుగుదలే నా సంకల్పం" అని ఎంఈఓ ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తేజస్విని మాట్లాడుతూ, "సార్ మాకు అధికారిగా కాకుండా మా కుటుంబ సభ్యుడిగా మారారు" అంటూ ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలిపింది. కేజీబీవీ ప్రిన్సిపాల్ తిరుమల దేవి మాట్లాడుతూ, "ఎంఈఓ దత్తత తీసుకున్నది ఈ ముగ్గురినైనా, ఇక్కడి ప్రతి విద్యార్థిని సమస్య తన సమస్యగా భావించి ముందుండి పరిష్కరిస్తారు. ఎంత పనులున్నా పిల్లల పుట్టినరోజులకు హాజరై వారిలో స్ఫూర్తి నింపుతారు" అంటూ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ విశేషాలు కార్యక్రమంలో ఎంఈఓ పి. ఆంజనేయులు , ప్రిన్సిపాల్ తిరుమల దేవి, టీచర్స్ సునందా , జ్యోతి ఫ్లారెన్స్ సక్కుబాయి స్వాతి, మేరీ సుజాత సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# మెదడులో క్యాన్సర్ గడ్డతో బాధపడుతున్న పాపకు చైతన్య హై స్కూల్ చిన్నారుల (విద్యార్థుల) ఆపన్నహస్తం



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం లోని కొలుకుల రోడ్డులో నివసించుచున్న యమ్ వి .నారాయణ అనే వ్యక్తి టైలరింగ్ పనిచేసుకుంటూ జీవించుచున్నాడు. వీరికి గోపిక పూర్ణిమ నాలుగో తరగతి చదువుతున్న పాప కలదు. ఈ పాప వీ్యూ స్కూల్ , ఎర్రగొండపాలెం నందు చదువుతున్నది. ఈమధ్య పాపకు వాంతులు ఎక్కువగా ఉండటం వలన ఎర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించగా, వారు గుంటూరు జనరల్ హాస్పిటల్ కి వెళ్ళమని చెప్పారు. అక్కడికి వెళ్ళగా ఆ పాపకు మెదడులో గడ్డ ఏర్పడినదని తెలిపారు. ఆ గడ్డను తొలగించడానికి రేడియేషన్ చేయించాలని అందుకు కొంత ఖర్చు అవుతుంది అని తెలిపారు. ప్రస్తుతం పాపను హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు. టైలరింగ్ పని చేసుకుంటూ జీవించుచున్న ఇతనికి పాప యొక్క అనారోగ్య పరిస్థితి చాలా ఇబ్బంది కలిగించినది. కనుక ఈ పాపకు రేడియేషన్ చేయించడం ద్వారా కొంత వరకు ఇబ్బంది ఉండదని, అందుకు అయ్యే ఖర్చు కొరకు అతడు ఇతరులను సహాయం అర్థించుచున్నాడు. ఈ విషయం తెలుసుకున్న చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, యాజమాన్యం వారు వెంటనే స్పందించి ఈ పాప వైద్యం కొరకు పాఠశాల విద్యార్థుల నిధి నుండి ఈ పాప వైద్యం కొరకు రూ.10,000/- మరియు మా పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి ప్రణవి ఏడవ తరగతి లివికశ్రీ వాళ్ళ నాన్నగారు స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ యన్ .రామకృష్ణ స్ఫూర్తితో వారు దాచుకున్న అమౌంటు లో పాప ఆరోగ్యం నిమిత్తం 20000 రూపాయలు వారి అమ్మ పుష్పలత చేతి మీద ఆర్థిక సహాయం అందించారు . మొత్తము కలిపి పాఠశాల తరపున రూ. 30,000/- పాప తండ్రి నారాయణ కి అందించారు.ఈ కార్యక్రమానికి ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ వయసున్న పాప అనారోగ్య స్థితిలో బాధపడుతుండగా విద్యార్థులు అందరూ కలిసి ఈ పాపకు తమకు తోచిన సహాయాన్ని అందించటం హర్షించదగ్గ విషయమని, విద్యార్థులు పొదుపు చేయడం, అందులోనుంచి సామాజిక సేవా కార్యక్రమాలకు ఆ డబ్బును ఉపయోగించడం వంటి లక్షణాలు కలిగిన ఈ విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప గొప్ప కార్యాలను చేయాలని కోరుకుంటూ, ముఖ్యంగా ఇంత గొప్ప కార్యక్రమానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యము వారికి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి. ఆంజనేయులు , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. లక్ష్మీ , ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సతీమణి పుష్పలత ,సి ఆర్ పి కోటి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల భూములను తక్కువ రేటు కొనుగోలు చేసి రైతులను కూలీలుగా మార్చారు. ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లాలో రైతుల వద్ద నుండి తక్కువ ధరకే భూములు కొనుగోలు చేసి ఇప్పటివరకు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టకుండా రైతులను వ్యవసాయ కూలీలుగా మార్చారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు శుక్రవారం అసెంబ్లీలో ప్రెస్నోత్కాల సమయంలో ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ దాచేపల్లి, మాచవరం మండలాల్లో చెన్నై పాలెం గ్రామంలో సరస్వతి పవర్ ప్లాంటేషన్ వారు తక్కువ ధరకే భూములు కొనుగోలు చేసి ఇప్పటివరకు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టకుండా రైతులను మోసం చేశారన్నారు. రైతులు ఒకప్పుడు ఈ భూములలో రైతులు వద్దనుండి 30000 నుండి 60000 వరకు కొనుగోలు చేసిన భూములు ఈరోజు ఎకరా 30 లక్షలు ధర పలుకుతుందన్నారు ఫ్యాక్టరీ నిర్మాణం చేపడితే ఆ ఫ్యాక్టరీలో భూములు ఇచ్చిన రైతులు యొక్క కుటుంబాల వారికి ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూసి తక్కువ ధరకే భూములు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటివరకు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టకపోవడంతో బీడు భూములు పక్కనే ఉన్న పంట భూములు కూడా నష్టపోతున్నారని దీనిపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విన్నవించారు. వైసిపి నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని రాష్ట్రానికి ప్రాజెక్టులు వస్తే వాళ్లకి కళ్ళ మంటని తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు

# గ్రామదేవతల దీవెనలే దేశాభివృద్ధికి పునాది..!! నంద్యాల ఎం.పీ డాక్టర్.బైరెడ్డి.శబరి..!!

వైభవంగా పాత ముచ్చుమర్రిలో శ్రీ చౌదేశ్వరీదేవీ, శ్రీ మశమ్మ, శ్రీ గంగమ్మ నూతన ఆలయాల ప్రతిష్ట...!!

నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి.

**నందికొట్కూరు ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** గ్రామదేవతల దీవెనలే దేశాభివృద్ధికి పునాది అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్.బైరెడ్డి.శబరి అన్నారు.శుక్రవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి గ్రామంలో బైరెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో,వేద పండితులు తెలకపల్లి.రఘురామ శర్మ పర్యవేక్షణలో వైభవంగా శ్రీ చౌదేశ్వరీదేవీ,శ్రీ మశమ్మ,శ్రీ గంగమ్మ అమ్మవార్ల నూతన ఆలయాలు,విగ్రహాల ప్రతిష్ట నిర్వహించారు.గ్రామ దేవతలకు నంద్యాల ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరి,ఆమె భర్త డాక్టర్.శివచరణ్ రెడ్డి,నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి,ఆయన భార్య బైరెడ్డి.భారతమ్మ,బైరెడ్డి.విష్ణువర్ధన్ రెడ్డి,ఆయన భార్య బైరెడ్డి.శ్రీలత,కూతురు బైరెడ్డి.అనూషారెడ్డి,కర్నూలు ఎం.పీ బస్తిపాడు నాగరాజు తదితరులు విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.పీ డాక్టర్.బైరెడ్డి.శబరి మాట్లాడుతూ మా గ్రామం ముచ్చుమర్రి,నా నంద్యాల జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రజలు,భారత ప్రధాన మంత్రి నరేంద్ర.మోడీ నాయకత్వంలోని దేశ ప్రజలందరికీ గ్రామ దేవతల ఆశీస్సులు,దీవెనలు ఉండాలనీ ప్రత్యేక పూజలు



చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,టి.డి.పి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,వేలాదిమంది భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# కోమటినేని వారిపాలెం గ్రామంలో విద్యార్థులకు ఉచిత పరిక్ష కిట్లు పంపిణీ





**చిలకలూరిపేట ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** చిలకలూరిపేట నియోజకవర్గంలోని కోమటి నేని వారి పాలెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో శ్రీ కాలేషా గారు 50 మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్ష కిట్లు పంపిణీ చేశారు పరీక్షల సమయంలో అవసరమైన స్టేషనరీ సామాగ్రి లేక విద్యార్థులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరీక్ష కిట్లలో పెన్నులు పెన్సిళ్లు జామెట్రీ బాక్సులు, రైటింగ్ ప్యాడ్లు తదితర వస్తువులు ఉన్నాయి ఈ సందర్భంగా శ్రీ కాలేషా గారు మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు సమాన అవకాశాలతో ముందుకు రావాలని విద్యభవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి.




**జి.మాడుగుల, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో కృషి చేయాలని ఏటిడబ్ల్యువో నాగ శిరీష సూచించారు. జి.మాడుగుల గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. పది తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఇప్పటికే చదివిన పాఠ్యాంశాలను పునఃశ్చరణ చేసుకోవాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్యసాధనకు కట్టుబడాలని సూచించారు. ప్రతి రోజు సమయపాలన పాటిస్తూ చదువు, విశ్రాంతి, ఆరోగ్యంపై సమతుల్యత కలిగి ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బలహీన విద్యార్థులకు అదనపు బోధన అందించాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రిన్సిపల్ వేణు ప్రసాద్, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పారయ్య, ఏకలవ్య ప్రిన్సిపాల్ కిషోర్, వైద్యాధికారి ఇందిరా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో రాయాలని సూచించారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చర్ల రెవిన్యూ అధికారుల పని తిరుపై జిల్లా కలెక్టర్ స్పందించాలి

**న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్**

**కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్**



**చర్ల, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా చర్ల మండలం తేగడ గ్రామపంచాయతీ అంజనాపురం గ్రామంలో పక్షవాతంతో మెంతుల రమణ దివ్యంగురాలు,వృద్ధురాలు గత 60 సంవత్సరల నుండి అంజనాపురంలో జీవిస్తుంది ఈమెకు వివాహం జరగలేదు అన్న తమ్ముడు అక్క చెల్లెలు తల్లిదండ్రులు ఎవరూ లేనీ అభాగ్యురాలు ఒంటరి మహిళ పది నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం కొత్త తెల్ల రేషన్ కార్డులు ఇస్తాం పాత రేషన్ కార్డులో మీ పేరు డిలేట్ చేయించి మీ సేవలో కొత్త రేషన్ కార్డుకు ఆన్లైన్ చేయించుకోండి అని తెలియజేస్తే చర్ల మీ సేవలో ఆన్లైన్ చేయించింది.కానీ రెవెన్యూ అధికారుల దగ్గర 10 నెలల నుండి పెండింగ్ లో ఉంది రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒక దివ్యంగురాలు 10 నెలల నుండి బియ్యం రాక ఇంటిటికి తిరిగి బిక్షం అడుక్కుటుందనీ అదే రెవిన్యూ అధికారులు రేషన్ కార్డు పెండింగ్ లో లేకుండా పని చేసి ఉంటే ఆమె ఇంటింటికి తిరిగి అడుక్కోవలసిన అవసరం లేదు కదా దీనికి కారణం రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యమేననీ చర్ల రెవిన్యూ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోని ఇటువంటి పొరపాటులు భవిష్యత్ లో జరగకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు.ఈ సందర్భంగా ముసలి సతీష్ చర్ల తాసిల్దార్ శ్రీనివాసుతో మాట్లాడుతూ... కొత్త రేషన్ కార్డు వచ్చేంతవరకు తేగడ పంచాయతీలో ఉన్న గిరిజన స్టోర్ లో మెంతుల రమణకు కొంతకాలం బియ్యం వచ్చే విధంగ సేల్స్ మెన్ తో మాట్లాడి బియ్యం ఇప్పించండి అని అడగగా అది నా పరిధి కాదు అని చెప్పి మాట్లాడటం ఇది చాలా దుర్మార్గమైన పరిస్థితి 100 ఎకరాలు ఉన్న భూస్వాములకు చర్ల మండలంలో రెవెన్యూ అధికారులు తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారు అగ్రవర్ణకులస్థుకు అంతస్తులు ఉన్నవారికి కార్లు బంగ్లాలు ఉన్నవారికి కూడా తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారని కానీ నిరుపేద కుటుంబాలకు దివ్యాంగులకు తెల్ల రేషన్ కార్డులు పెండింగ్ లో పెడుతున్నారని బియ్యం రాక దివ్యాంగులు ఇంటింటికి తిరిగి అడుక్కొని తింటున్నారని దీని కారణం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమేనని మానవతా దృక్పథంతో ఆలోచించి జిల్లా అధికారులు కలెక్టర్ చర్ల రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకొని చర్ల మండలంలో ఉన్న బడుగుబలహీన వర్గాలకు నిరుపేదలకు అన్యాయం జరకుండా రోజులు తరబడి ఆఫీస్ చుట్టూ తిరకుండ న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తెల్ల రేషన్ కార్డులు ప్రతి పేదవాడికి తిండి దొరికే విధంగా చూడాలని సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం లేని యడల చర్ల రెవిన్యూ కార్యాలయం ముట్టడిస్తాం అని హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన శక్తుల సమీకరణే లక్ష్యం పోటీకి ముందుకు రావాలి

**భద్రాది కొత్తగూడెం, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** కొత్తగూడెం కేంద్రంలో బహుజన రాజ్య స్థాపన కోసం గ్రామీణ స్థాయి నుంచి రాజకీయ మార్పు ప్రారంభం కావాలని బహిరంగ పిలుపునిచ్చారు కురిమల శంకర్.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బహుజన వాదులకు కీలక అవకాశమని, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో పూలే-అంబేద్కర్ సిద్ధాంతాలను విశ్వసించే నాయకులు ధైర్యంగా పోటీ చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాలు మరియు మండల స్థాయిలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిష్కరించే వేదిక స్థానిక సంస్థలేనని పేర్కొన్నారు. బహుజన వాదులు అధికార వ్యవస్థలో భాగస్వాములు కావడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. పూలే-అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఉద్యమపరమైన దృక్పథంతో ప్రజాప్రతినిధులు ముందుకు రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. "పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప"అనే నినాదంతో గ్రామ గ్రామాన చైతన్య యాత్రలు నిర్వహించి బహుజన రాజ్య లక్ష్యాన్ని ప్రజల్లో బలంగా నాటాలని ఆయన సూచించారు. యువత,మహిళలు,వెనుకబడిన వర్గాలు రాజకీయంగా చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బహుజన సమాజ్ పార్టీ బహుజన వాదులను ఏకం చేయడానికి అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులకు బీఫార్మ్ అందజేయడానికి పార్టీ సిద్ధంగా ఉందని వెల్లడించారు. అభ్యర్థుల ఎంపికలో సామాజిక నిబద్ధత,ప్రజా సమస్యలపై అవగాహన,ఉద్యమ పట్ల అంకితభావంవంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గంలో బహుజన శక్తులను ఒకే వేదికపైకి తీసుకురావడానికి త్వరలోనే విస్తృత స్థాయి సమావేశాలు, చర్చా వేదికలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ప్రతి గ్రామంలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి ఎన్నికల వ్యూహాన్ని అమలు చేస్తామని తెలిపారు. ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేయదలచిన పూలే-అంబేద్కర్ వాదులు తనను సంప్రదించాలని సూచించారు. సంప్రదించవలసిన నంబర్: 9908796369 "చేయి చేయి కలిపితేనే బహుజన రాజ్యం సాధ్యం... రాజకీయాధికారం ద్వారానే సామాజిక మార్పు సాధ్యం" అని కురిమల శంకర్ పేర్కొన్నారు.



# పేదల సొంతింటి కల సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు సిద్ధం -- జితేందర్ రెడ్డి**





**గండీడ్, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల సొంతింటి కల నెరవేరుతోందని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగాయపల్లి, సల్కర్‌పేట్ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచుల సంఘం అధ్యక్షులు భగవంతు రెడ్డితో కలిసి లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక భద్రతా చిహ్నమని, ఆ కలను కాంగ్రెస్ ప్రభుత్వం కార్యరూపంలోకి తీసుకువచ్చిందన్నారు. ఆర్థికంగా బలహీన వర్గాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంత గృహాల్లోకి ప్రవేశిస్తున్నాయని తెలిపారు. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. సర్పంచుల సంఘం అధ్యక్షులు భగవంతు రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రహదారులు, తాగునీటి సౌకర్యం, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల ఆశలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గంగుల పద్మమ్మ, పల్లె లక్ష్మారెడ్డి, టిక్యా నాయక్, ఆకునూరి రఘు, నాయకులు మాజీ ఎంపీటీసీ వెంకట్ రామ్ రెడ్డి, ఆశి రెడ్డి, గంగుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టలో భారీ ఎన్కౌంటర్...

**ఐదుగురు మావోయిస్టులు మృతి....**

**మృతులలో మావోయిస్టు అగ్ర నేతలు...**

**హైదరాబాద్ ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** రాయపూర్, తెలంగాణ, చతిస్గడ్ సరిహద్దులలో ఉన్న కర్రెగుట్టలో గురువారం భారీ ఎన్కౌంటర్ జరిగింది. ఈ ఎదురు కాల్పులలో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారని పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు హతమైనట్లు భద్రతా దళాలు భావిస్తున్నాయి. ఇప్పటివరకు ఉన్నత అధికారులు, మావోయిస్టు పార్టీ ఈ విషయం ధ్రువీకరించలేదు. మావోయిస్టు నేత దేవ్ జి ఉన్నారనే సమాచారంతో సుమారు 5,000 మంది భద్రతా దళాలను పోలీసు ఉన్నత అధికారులు కర్రెగుట్ట లో మోహరించారు. అక్కడ పరిస్థితి ఉధృతంగా మారింది. మావోయిస్టులకు, పోలీసు బలగాలకు మధ్య ఎదురు కాల్పు లు కొనసాగుతున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుటలోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా సంస్థల నుండి పోలీసు అధికారులకు సమాచారం అందిందని అన్నారు. ఈ సమాచారం మేరకు భద్రతాభాగాలు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టగా ఎదురు కాల్పులు జరిగాయని చెప్పారు. దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజులలో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్రం తన చర్యలను మరింత వేగవంతం చేసింది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు ఎన్కౌంటర్లో మరణించగా, వేలాదిమంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోయిస్టులను ప్రభుత్వం ఇప్పటికే అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కేంద్ర నాయకులు బీహార్ మిశ్రా, దేవ్ జి, గణపతి సజీవంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సైతం మావోయిస్టు కీలక నేతల వివరాలపై దృష్టి సారించింది. తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు కేంద్ర హోం శాఖకు నివేదిస్తుంది. మార్చి 31 లోపు మావోయిస్టులను అంతం చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంటుందా, మావోయిస్టులు తమ ప్రభావాన్ని చూపుతారా అనే విషయాన్ని వేచి చూడాల్సిందే.....



# గట్టుప్పల్లో బెల్ట్ షాపులపై కఠిన చర్యలు...!



**ప్రతినిధి కురుపాటి గణేష్‌గట్టుప్పల్ మండలం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల్ మండలంలో బెల్ట్ షాపులు, నాటు సారా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సంజీవరెడ్డి హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు రూ.5 లక్షల వరకు బైండోవర్ చర్యలు ఉంటాయని తెలిపారు..శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# పోలీస్ జాగిలాలను అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఎనిమిది నెలల పాటు ఐఐటిపి మొయినాబాద్‌లో బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించిన పోలీస్ జాగిలాలు షైనీ,లైకాలను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.పేలుడు పదార్థాలను కనుగొనడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన జాగిలాలు జిల్లా పోలీస్ శాఖలో సేవలందించేందుకు రావడం సంతోషకరమన్నారు.పోలీస్ జాగిలాలను అభినందించిన ఎస్పీ. ఎనిమిది నెలల పాటు ఐఐటిపి మొయినాబాద్‌లో బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించిన పోలీస్ జాగిలాలు షైనీ,లైకాలను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.పేలుడు పదార్థాలను కనుగొనడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన జాగిలాలు జిల్లా పోలీస్ శాఖలో సేవలందించేందుకు రావడం సంతోషకరమన్నారు.

# మురుగునీటి సమస్యకు చెక్: 13వ వార్డులో సిమెంట్ పైపుల ఏర్పాటు

**కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ**



**పరిగి, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** పరిగి పట్టణంలోని 13వ వార్డులో గత కొన్ని రోజులుగా మురుగునీటి కాలువలో అడ్డంకులు ఏర్పడి నీటి ప్రవాహం నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్పందించిన 13వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ ప్రత్యక్షంగా అక్కడికి వెళ్లి మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం శుక్రవారం వెంటనే చర్యలు చేపట్టిన మున్సిపల్ సిబ్బంది కాలువపై సిమెంట్ పైపులను అమర్చారు. దీంతో మురుగునీటి ప్రవాహం ఎటువంటి ఆటంకం లేకుండా సాగుతున్నట్లు కౌన్సిలర్ తెలిపారు. స్థానికులు కూడా సమస్య పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. కాలనీలో శుభ్రత, మురుగునీటి పారుదల, విధి దీపాలు, రోడ్ల పరిస్థితి, ముఖ్యంగా వేసవికాలం ప్రారంభం కావడంతో తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రతిరోజూ సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏ సమస్య తన దృష్టికి వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని, ప్రజలక

# నేడు మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో జెడివి ప్రసాద్



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు బడుగు రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి జెడివి ప్రసాద్ తెలిపారు. మండల అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించే సర్వసభ్య సమావేశానికి మండలంలో ఉన్న 33 పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు అలాగే మండల పరిధిలో ఉన్న వివిధ శాఖల మండలాధికారులు తమ నివేదికలతో తప్పనిసరిగా హాజరుకావాలని లేని పక్షంలో వారి పేర్లను ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని ఆయన తెలిపారు

## సీఐ విద్యాసాగర్,ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పెనికేరు గ్రామంలో 'పల్లె నిద్ర కార్యకమం.





**ఆలమూరు, ఫిబ్రవరి 20(అఖండ భూమి న్యూస్):**డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం, పెనికేరు గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే ఉద్దేశంతో పెనికేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్,ఆలమూరు ఎస్సై జి.నరేష్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి పెనికేరు లొ నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొని గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, తాగునీటి సమస్య, రహదారి సదుపాయాలు, విద్యుత్ సమస్యలు, శాంతి భద్రతల పరిరక్షణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.అధికారులు ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. గ్రామంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజలతో సాన్నిహిత్యం పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదపడతాయని గ్రామస్థులు అభిప్రాయపడి అధికారుల చర్యలను అభినందించారు.

# పరిగిలో మురుగునీటి సమస్యకు చెక్

**13వ వార్డులో సిమెంట్ పైపుల ఏర్పాటు**

**-- కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ**

**పరిగి, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** పరిగి పట్టణంలోని 13వ వార్డులో గత కొన్ని రోజులుగా మురుగునీటి కాలువలో అడ్డంకులు ఏర్పడి నీటి ప్రవాహం నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దుర్వాసన, దోమల వ్యాప్తి వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై స్పందించిన 13వ వార్డు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ స్వయంగా ప్రాంతాన్ని సందర్శించి మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిస్థితిని సమీక్షించారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఆమె వెంటనే తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శు క్రవారం మున్సిపల్ సిబ్బంది కాలువపై సిమెంట్ పైపులను ఏర్పాటు చేసి నీటి ప్రవాహం సజావుగా సాగేందుకు చర్యలు తీసుకున్నారు. పైపుల అమరికతో మురుగునీటి ప్రవాహం ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగుతోందని కౌన్సిలర్ తెలిపారు. సమస్య పరిష్కారంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కాలనీలో శుభ్రత, మురుగునీటి పారుదల, వీధి దీపాలు, రోడ్ల పరిస్థితి వంటి అంశాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ముఖ్యంగా వేసవికాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. "ఏ సమస్య నా దృష్టికి వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించడం నా బాధ్యతగా భావిస్తున్నాను. ప్రజల సహకారంతో 13వ వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్తాం" అని కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ స్పష్టం చేశారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి చిరస్మరణీయం ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి



**కుల్కచర్ల ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** కుల్కచర్ల మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గిరిజన సోదరులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేడుకల సందర్భంగా భారీ ఊరేగింపు నిర్వహించారు. యువత, మహిళలు డప్పుల మోతలతో ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ నృత్యాలు ప్రదర్శించారు. గిరిజన సంస్కృతి, ఆచారాలను ప్రతిబింబించే వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. మండల కేంద్రం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం, సామాజిక ప్రగతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. గిరిజనులకు భూములు, ఇళ్లు అందజేసి వారి జీవన స్థాయిని మెరుగుపరిచిన ఘనత ఆనాటి ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. గిరిజనుల హక్కులను కాపాడుతూ వారి అభివృద్ధికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. గిరిజనుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పరిగిలో గిరిజన భవన నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. ఈ భవనం గిరిజనులకు సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా గిరిజన సమాజం విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు బాటనీ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ఇంటర్వ్యూ,డెమో

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీ**

**మంచిర్యాల ఐడి డిగ్రీ కళాశాలలో నిర్వహణ**

**ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**



**బెల్లంపల్లి ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీ అయిన బాటనీ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు గాను అభ్యర్థులు నేడు మంచిర్యాల ఐడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూ అలాగే డెమోకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ముందస్తుగా ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారు ఈరోజు మంచిర్యాల ప్రభుత్వ ఐడి డిగ్రీ కళాశాలకు గోదావరి రోడ్ మంచిర్యాలలో ఉదయం 10 గంటలకు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో రావాలని పేర్కొన్నారు.సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55% మార్కులతో పాటు(ఎస్సీ,ఎస్టీలకు 50 శాతం) పీహెచ్డీ అర్హత కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.పీహెచ్డీ లేనిపక్షంలో నెట్ అర్హత కలవారికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.నెట్ తర్వాత స్లెట్ లేదా సెట్ అర్హత గల వారిని తీసుకుంటామని స్పష్టం చేశారు. పై అర్హతలు అభ్యర్థులు లేని పక్షంలో సంబంధిత సబ్జెక్టులో పీజీ చేసిన వారిని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. డిగ్రీ స్థాయిలో బోధన అనుభవానికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 9959269975 సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు...

అఖండ భూమి

శనివారం 21-02-2026

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి సూర్యచంద్ర




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం అన్నదాతలకు ఎప్పుడు అండగా ఉంటుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి రాజాన సూర్యచంద్ర అన్నారు ఈ మేరకు శుక్రవారం నాతవరం మండలంలో చెర్లోపాలెం తదితర గ్రామాలలో రైతులు పండిస్తున్న ఆరుతడి పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పెసర మినప బొబ్బర తదితర పంటలకు మద్దతు ధర అందిస్తూ అన్నదాతలకు అండగా నిలుస్తుంది అన్నారు రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రైతు ఖాతాలో 24 గంటల్లోనే ధాన్యం డబ్బులను జమ చేసిందని ఆయన అన్నారు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు బాసటగా ఉంటుందని రైతులకు వడ్డీ లేని రుణాలు వ్యవసాయ యాంత్రీకరణ డిజిటల్ వ్యవసాయము విత్తనాలకు రాయితీ ఎరువుల సరఫరా పంటల బీమా ఉద్యానవన శాఖ ద్వారా పండ్ల తోటలకు రాయితీ కల్పిస్తూ రైతులు కోసం బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాతవరం మండలం జనసేన పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డు సూర్య శేఖర్ మాకిరెడ్డి వెంకటరమణ జనసేన నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## కొత్తపల్లి గ్రామంలోపల్లెనిద్ర. ఎస్సై పవన్ కుమార్





**గోకవరం, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఉత్తర్వులు ప్రకారం గోకవరం మండలం, కొత్తపల్లి గ్రామం లో నార్త్ జోన్ డి.ఎస్.పి ఆధ్వర్యంలో కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్, గోకవరం సబ్ ఇన్స్పెక్టర్ , ఆధ్వర్యంలో పల్లెనిద్ర లో భాగంగా కొత్తపల్లి గ్రామ ప్రజల తో కలిసి అయి గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని నోట్ చేసుకొని వాటి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో గల ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, యువత గంజాయి వంటి చెడు వ్యాసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణ లో గ్రామ ప్రజలు భాగం కావాలని పలు సూచనలు చేసి, సైబర్ క్రైమ్ వంటి నేరాలపై అవగాహన కల్పించి అనంతరం నార్త్ జోన్ డి.ఎస్.పి వై. శ్రీకాంత్ , కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి వి ఎస్ మూర్తి , గోకవరం ఎస్సైపవన్ కుమార్, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ సభ్యులు, యువకులతో కలిసి గ్రామం లో గస్తీ నిర్వహించారు.

## తంగెళ్ళ హార్ట్ కేర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్




**కాకినాడ జిల్లా కాకినాడ / జగ్గంపేట ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ టౌన్ సూర్యారావుపేట లో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ సోదరుడు ప్రముఖ డాక్టర్ తంగెళ్ళ వెంకటేశ్వరరావు నూతనంగా ఏర్పాటు చేసిన తంగెళ్ల హార్ట్ కేర్ హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ వెంకటేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ డాక్టర్ వెంకటేశ్వరరావు గారు కావాలనుకుంటే హైదరాబాద్, అమరావతి వంటి నాగరాలలో తన హాస్పటల్ పెట్టవచ్చు అని కానీ తన అన్నయ్య గారైన తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ గారి నియోజకవర్గం లో ప్రజలకు కోసం ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం జనసేన నాయకులు పెండెం దొరబాబు,ముత్తా శశిధర్,అశోక్, సత్య,తదితరు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆట విడుపు....!!

కృష్ణానదిలో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి దంపతులు పడవలో విహార యాత్ర...!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి గ్రామ సమీపంలో ఉన్న కృష్ణానదిలో శుక్రవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి,ఆమె భర్త డాక్టర్.శివచరణ్ రెడ్డిలు పడవలో విహార యాత్ర చేశారు.బైరెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో,వేద పండితులు తెలకపల్లి.రఘురామశర్మ పర్యవేక్షణలో వైభవంగా శ్రీ చౌడేశ్వరీదేవీ,శ్రీ మశమ్మ,శ్రీ గంగమ్మ అమ్మవార్ల నూతన ఆలయాలు,విగ్రహాల ప్రతిష్ట నిర్వహించారు.ఈ కార్యక్రమం అనంతరం కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం గ్రామానికి చెందిన తిక్కస్వామి,వెంకటేశ్వర్లు ల పడవతో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి ని చూసేందుకు ఏటి అవతలి ఒడ్డు నుంచి పడవతో ఇవతలికి వచ్చారని తెలుసుకున్నారు.వారి విన్నపం మేరకు పడవలో ఎం.పీ డాక్టర్.బైరెడ్డి.శబరి,ఆమె భర్త డాక్టర్.శివ చరణ్ రెడ్డిలు విహరించారు.

## వలసంపేటలో సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన టిడిపి సీనియర్ నాయకులు మిడతాన సత్య వరప్రసాద్




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల వలసంపేట గ్రామపంచాయతీలో 12 లక్షలు సుమారు నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మిడతాన సత్య వరప్రసాద్ గ్రామ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో మన గ్రామానికి రెండవ విడతగా 12 లక్షల సుమారు నిధులు మంజూరు చేశారని వాటిని మన గ్రామంలో 3.5 లక్షల నిధులతో మాసాపు కొండబాబు ఇంటి వద్ద నుండి నవర సత్యనారాయణ ఇంటి వద్ద వరకు సిమెంట్ రోడ్డు పనులు చేయడం జరుగుతుందని మరొకచోట 3.75 లక్షలతో 250 మీటర్ల సిమెంట్ రోడ్డు వేయడం జరుగుతుందని ఊటుమళ్ల గ్రామంలో 4. 50 లక్షలు నిధులతో 320 మీటర్లు సిమెంట్ రోడ్డు వేయడం జరుగుతుందని దీనిని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ భాగస్వాములై మన గ్రామంలో సిమెంట్ రోడ్లను నాణ్యమైన రోడ్లుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని అయ్యన్న ఆశయాలకు అనుగుణంగా అందరం ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మిడతాన వినయ్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మహిళలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలియుగ ప్రత్యక్ష దైవంవెంకటేశ్వర స్వామి వారిని అవమానించి అపచారం చేసిన వైసీపీ ఎమ్మెల్యేలపై ఢిల్లీలో మండిపడ్డ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఢిల్లీలో ఎంపీ సానా సతీష్ కార్యాలయంలో జగంపేట ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో వైసిపి వారు చేసిన అపచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. శాసన మండలి సమావేశాల్లో వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని కాళ్ళ జోళ్ళు తో తీసుకొచ్చి అపచారం చేయడమే కాకుండా బడ్జెట్ సమావేశాల్లో తమ తప్పును తప్పుదోవ పట్టించడానికి వారు చేసిన కార్యక్రమం ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. ముఖ్యంగా శాసన సభ సమావేశాల్లో పాల్గొనకుండా పారిపోతున్నారని గతంలో శాసనసభలో బిజెపి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఒక్కరే ఉండి శాసనసభలో ఎలా వ్యవహరించారు ఒక్కసారి గుర్తు ఎరగాలని మీరు 11 మంది ఉన్నారని 11 మంది వచ్చి 11 నిమిషాలు మాత్రమే ఉండి పారిపోతున్నారు అని శాసనసభలో బడ్జెట్ పై మీ సూచనలు సలహాలు ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని దొంగే దొంగ అన్నట్టుగా మీ వ్యవహారం కొనసాగుతుందని కుటమి ప్రభుత్వం



తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ వెంకటేశ్వర స్వామి



పై ఎంతో భక్తిశ్రద్ధలు కలవారని ఆ స్వామి కృపాకటాక్షాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల వ్యవహారంలో అజమాయిషి చేయటం కానీ తప్పులు జరిగిన ఉపేక్షించే వ్యక్తి కాదని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. మీకు ఏమైనా సమయం ఉంటే దీనిపై ప్రత్యేక చర్చకు సిద్ధం కావాలని జ్యోతుల నెహ్రూ సవాల్ విసిరారు.

## బూరుగుపూడి మాజీ సర్పంచ్ పాఠం శెట్టి సూర్యచంద్ర పై మండిపడ్డ జగ్గంపేట నియోజకవర్గం టిడిపి నేతలు



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బూరుగు పూడి మాజీ సర్పంచ్ పాఠం శెట్టి సూర్యచంద్ర మండిపడ్డారు. ముఖ్యంగా నిన్నటి రోజు విలేకరుల సమావేశంలో సూర్యచంద్ర మాట్లాడుతూ అవినీతి నిరూపిస్తా కాలువలు కొలుద్దాం రండి అంటూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూపైన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పైన పదేపదే అసత్య ఆరోపణలు చేస్తూ తన అవినీతిని కప్పిపెట్టుకుని పదే పదే నిందలు వేయటం సరికాదని జగ్గంపేట నియోజకవర్గం ఏర్పడిన తర్వాత నియోజకవర్గాన్ని 40 సంవత్సరాలుగా నాలుగు సార్లు శాసనసభ్యుడిగా అభివృద్ధి పథంలో నడిపించిన ఏకైక వ్యక్తి జ్యోతుల నెహ్రూ అని అన్నారు. ముఖ్యంగా 2005 నుంచి పోలవరం కాలవ ఏర్పడిన దగ్గర్నుండి జెసిబి లు ట్రాక్టర్లు తో మట్టిని తోలుకుంటున్నారని అంతేకాకుండా సూరంపాలెం గొల్ల మెట్ట ను గత వైసిపి ప్రభుత్వం అప్పటి కలెక్టర్ మురళీధర్ రెడ్డి కాకినాడ కు 23 వేల లారీల మట్టిని తోలడం జరిగిందని అదేవిధంగా ఇళ్ల నిర్మాణాని పునాదులకు వ్యవసాయాన్ని మెరక చేసుకునేందుకు అనేకమంది మట్టి తోలుకుంటున్నారని ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచితం ఇసుక విధానాన్ని తీసుకొచ్చి సామాన్యులను ఆదుకుంటుందని గత ప్రభుత్వంలో ఇసుక లేక భవన నిర్మాణ కార్మికుల దగ్గర నుండి అందరూ ఇబ్బందులు గురి అవ్వడం నీకు కనపడలేదా అని వారు ప్రశ్నించారు. గురువింద గింజ మాదిరిగా నువ్వు దేశ విదేశాల్లో జనసేన పార్టీలో జనసైనికుల దగ్గర నుండి విరాళాలు సేకరించి ఇంటింటికి గ్లాసు మొక్క పంపిణీ చేశానని ముసుగులో కోట్లాది రూపాయలు దోచుకున్నావని ఆ డబ్బులు మీ కుటుంబ సభ్యులందరి బ్యాంక్ అకౌంట్ లో ఉన్నాయని అవన్నీ ముందు బయట పెట్టాలని నీ కొడుకులను ఎంబిబిఎస్ ఏ విధంగా చదివిస్తున్నావో ప్రజలకు వివరించాలని గత మూడుసార్లు సర్పంచ్ గా బూరుగు పూడి గ్రామాన్ని ఏ విధంగా దోచుకున్నావో ప్రజలందరికీ తెలుసని వారు అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తీర్చుకుని జరిగిన అభివృద్ధిని సంక్షేమాన్ని చూసి మాట్లాడు అని నువ్వు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలకు జ్యోతుల నెహ్రూ గురించి తెలిసినని నువ్వు నీ స్వలాభం కోసం వేరే పార్టీలు మారాలనే ఉద్దేశంతోనే మా నాయకుడిని కావాలని విమర్శిస్తున్నామని ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని లేదంటే ప్రజలే నీకు తగిన బుద్ధి చెబుతారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, పోతుల మోహనరావు, జీను మణిబాబు, వీరంరెడ్డి కాశి బాబు, పిల్లా చంటిబాబు, రేఖ బుల్లి రాజు, అడబాల భాస్కరరావు, బుర్రి సత్తిబాబు, ఉంగరాల రాము, దేవరపల్లి మూర్తి, కుంచే రాజా, బస్వ చినబాబు, రాయి సాయి, సాంబతుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

లక్ష్మక్కపల్లి లో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**రాజాపేట ఫిబ్రవరి 20 .(అఖండభూమి న్యూస్):** రాజాపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. ఎస్సీ సబ్ ప్లాన్, ఎన్ఆర్ఈజీఎస్ ల ద్వారా 13 లక్షల రూపాయల తో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల రాజయ్య ఉపసర్పంచ్ సిద్దులు గ్రామపంచాయతీ కార్యదర్శి స్వర్ణ, కాంట్రాక్టర్ చిన్ని సత్యనారాయణ, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.సర్పంచ్ ఇండ్ల రాజయ్య ఉప సర్పంచ్ పుప్పాల సిద్ధులు సెక్రటరీ స్వర్ణ, వార్డ్ నెంబర్ ఇంజ కరుణాకర్, ఇండ్ల రజనీకాంత్ భీమనపల్లి కృష్ణ, ఇండ్ల అలివేలు ఇంజ శ్యామల, యాసిరేని శంకరయ్య ఉన్నారు.

## ప్రోటోకాల్ పాటించకుండా సమావేశం నిర్వహిస్తున్న ఏవో.

ప్రోటోకాల్ పాటించని ఏవో పై చర్యకు డిమాండ్



**రాజాపేట ఫిబ్రవరి 20. (అఖండభూమి న్యూస్):** రాజపేట మండల వ్యవసాయ అధికారిని పద్మజ ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని టీఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘునాథపురం సర్పంచి పల్లె సంతోష్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 19వ తేదీన రాజపేట రైతు వేదికలో జరిగిన సమావేశం కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని తలపించిందని విమర్శించారు. నేషనల్ మిషన్ ఆన్ నేచర్ ఫార్మింగ్ శిక్షణ ధ్రువీకరణ పత్రల పంపిణీ రైతుల ప్రత్యేక సమావేశానికి కాంగ్రెస్ నాయకులను వేదిక పైకి ఆహ్వానించడం సబబు కాదన్నారు. కాంగ్రెస్ నాయకుల మెప్పు పొందేందుకు ఇలాంటి అప్రాజస్వామిక విధానాలు కాకుండా ప్రభుత్వ పథకాలాన్ని మండలంలోని అర్హులైన రైతులందరికీ సకాలంలో అందేలా ఏవో పద్మజ కృషి చేస్తే బాగుంటుందని పల్లె సంతోష్ అన్నారు. రఘునాథపురం రైతు వేదికలో ఏర్పాటు చేయాల్సిన సమావేశం రాజాపేట రైతు వేదికలో ఏర్పాటు చేయడం లో అంతరార్థం ఏమిటని పల్లె సంతోష్ గౌడ్ ఏవో ను ప్రశ్నించారు. ఈ విషయంపై ఏవో పద్మజను వివరణ అడిగే ప్రయత్నం చేయగా అందుబాటులో లేరు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ బ్రోచర్ ఆవిష్కరించిన శ్రీ జనగాం ఉపేందర్ రెడ్డి





**ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 2026-2027 సంవత్సరానికి ప్రవేశాల కొరకు కళాశాల దోస్త్ కమిటీ తయారు చేసిన బ్రోచర్ ను కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ,వదాన్యులు శ్రీ జనగాం ఉపేందర్ రెడ్డి గారు ఈ రోజు కళాశాల లో విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రవేశాలకు ప్రధానాచార్యులు మరియు అధ్యాపక బృందం అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని అభినందించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆలేరు కళాశాల లో ప్రవేశానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారామ్, దోస్త్ కమిటీ కన్వీనర్ శ్రీ నందకుమార్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు

## నూతన కార్పొరేటర్లను సన్మానించిన : పెరిక అంజయ్య...!




**ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ పట్టణం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్లు ఒ భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ లోని క్యాంప్ కార్యాలయంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ-అధ్యక్షులు,13వ డివిజన్ గుమ్మల జానకి-మోహన్ రెడ్డి మరియు 14వ డివిజన్ కార్పొరేటర్ బొజ్జ శంకర్..మొన్న జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, మరియు ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ పట్టణ ఉపాధ్యక్షులు కృష్ణ, పలు నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

## ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఆవిష్కరించిన : ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు...!





**ప్రతినిధి కురుపాటి గణేష్ దేవరకొండ ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని మండల లో గోడుకొండ్ల గ్రామంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణకు దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా (డిసిసి)అధ్యక్షులు పున్న కైలాష్ నేత..

## విద్యే భవిష్యత్తుకు బాట

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రత్యేక శిక్షణ -- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సాహం




**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** విద్యతోనే భవిష్యత్తు బంగారమవుతుందని మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తన సొంత నిధులతో నగరంలోని బోయపల్లి వైటీసీ భవనంలో ప్రభుత్వ పాఠశాలల నుండి ప్రతిభ ఆధారంగా ఎంపికైన విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉచిత ప్రత్యేక శిక్షణ తరగతులను గురువారం ఆయన పరిశీలించారు. పూర్తి వసతి సౌకర్యాలతో నిష్ణాతులైన ఉపాధ్యాయుల బృందం ద్వారా విద్యార్థులకు ఐఐటీ ప్రవేశం లక్ష్యంగా సమగ్ర శిక్షణ అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యావకాశాలు పొందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ మరియు వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన ఎమ్మెల్యే, పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించడమే లక్ష్యంగా కష్టపడి చదవాలని సూచించారు. లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రతిభతో ముందుకు సాగి ప్రముఖ విద్యాసంస్థల్లో స్థానాలు సంపాదించగలరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ సమన్వయకర్త రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్ ప్రారంభిస్తున్న దృశ్యం

వాటర్ ఫిల్టర్ ప్రారంభం




**రాజాపేట ఫిబ్రవరి 20, (అఖండభూమి న్యూస్):** రాజాపేట మండలంలోని బసంతపురం గ్రామంలో సర్పంచ్ మెండు రత్నమాల వాటర్ ఫిల్టర్ను శుక్రవారం ప్రారంభించారు. ఎన్నికల లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు గ్రామస్తులకు ఉచిత నీరు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుళ్లపల్లి రాజు, వార్డ్ సభ్యులు మెండు ఉపేందర్ రెడ్డి, వడ్లకొండ మాధవి, గంధమల్ల కవిత, ముల్కలపల్లి రమేష్, వడ్లకొండ రాములమ్మ, ఎంబీర్ ఫౌండేషన్ చైర్మన్ మెండు భాస్కర్ రెడ్డి, గంధమల్ల బాలకృష్ణ, మెండు మధుసూదన్ రెడ్డి,భీమగాని భూదయ్య, గుళ్లపల్లి స్వామి, గుళ్లపల్లి శ్రీను, మెండు మెండు మహేందర్ రెడ్డి,మెండు వెంకట్ రెడ్డి, గుళ్లపల్లి, లక్ష్మీనర్సయ్య, మెండు ప్రశాంత్ రెడ్డి, మెండు సాయికుమార్ రెడ్డి, గుళ్లపల్లి వినయ్, జంగిటి మహేష్, గుళ్లపల్లి వెంకటేష్,జంగిటి సాయి,మెండు సాయి రెడ్డి వడ్లకొండ సురేష్, వడ్లకొండ మహేష్, వడ్లకొండ శివ, తదూరి కిషోర్,చింతలపల్లి సాయి,ముల్కలపల్లి సాయిరాం, పిల్లిట్ల మహేందర్,పిల్లిట్ల సింహాద్రి పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో 22న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ పర్యటన

## జిల్లా కాంగ్రెస్ సమావేశానికి విస్తృత ఏర్పాట్లు



**వికారాబాద్, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 22న వికారాబాద్ జిల్లాలో నిర్వహించనున్న ఆంధ్ర--తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. సమావేశం విజయవంతం కావాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టారు. వికారాబాద్ పట్టణంలోని హరిత అతిథి గృహంలో ఈ సమావేశం జరుగనుండగా, రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని నాయకులు పేర్కొన్నారు. ముఖ్య అతిథుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. పట్టణంలో రహదారుల శుభ్రపరిచే పనులు, అలంకరణలు, సూచిక ఫలకాలు ఏర్పాటు వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఎస్.ఏ.పీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిగి శాసనసభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి సంతోషన్న, వికారాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. హెలికాప్టర్ దిగే ప్రదేశం, భద్రతా ఏర్పాట్లు, అతిథులు వెళ్లే మార్గం, వాహనాల నిల్వ ప్రదేశాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించి తగిన సూచనలు చేశారు. సమావేశం సందర్భంగా పార్టీ బలోపేతం, రాబోయే రాజకీయ కార్యాచరణ, ప్రజా సమస్యలపై కీలక చర్చలు జరగనున్నాయని నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ ప్రసంగాలపై పార్టీ కార్యకర్తల్లో ఆసక్తి నెలకొంది. వారి పర్యటనతో జిల్లాలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. పర్యటనను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారు.

# తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సేవలు అమోఘం

## దివ్యాంగులకు ఉచిత త్రిచక్ర వాహనాల పంపిణీ
## సేవాభావాన్ని కొనియాడిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20. (అఖండ భూమి న్యూస్ ):** సమాజంలో అణగారిన వర్గాలకు చేయూతనిస్తూ, దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపే దిశగా తెలంగాణ అమెరికా తెలుగు సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలు అమోఘమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రశంసించారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగులకు ఉచిత త్రిచక్ర వాహనాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే, శారీరక వైకల్యం ఒక అడ్డంకి కాదని, ఆత్మవిశ్వాసం ఉంటే దివ్యాంగులు కూడా సమాజంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించగలరని పేర్కొన్నారు. అయితే వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం సమాజం, ప్రభుత్వం, సేవా సంస్థల బాధ్యత అని స్పష్టం చేశారు. ఇలాంటి త్రిచక్ర వాహనాలు వారి దైనందిన జీవనంలో స్వయం ఆధారితత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశమని, వారికి విద్య, ఉపాధి, రవాణా, వైద్యం వంటి రంగాల్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణ అమెరికా తెలుగు సంఘం విదేశాల్లో ఉన్నప్పటికీ స్వస్థలంపై మమకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రభుత్వంతో చేయి కలిపితే మరింత మంచి ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా మరింత విస్తృత స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి దివ్యాంగుల జీవితాల్లో ఆశాకిరణాలు నింపాలని ఆకాంక్షించారు. త్రిచక్ర వాహనాలు అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, తమ దైనందిన ప్రయాణాల్లో ఇవి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఈ సహాయం ద్వారా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ 57వ విభాగ కార్పొరేటర్ ఎం. ప్రవీణ్ కుమార్, నాయకులు టాంకర కృష్ణయ్య యాదవ్, మైత్రి యాదయ్య, లీడర్ రఘు, ఎం. రాఘవేందర్, తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సేవా సంస్థ ప్రతినిధి ఎదిర ప్రమోద్ కుమార్, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో యర్రగొండ పాలెం నియోజక వర్గ స్థాయి వక్తృత్వ పోటీలు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లాలోని యర్రగొండ పాలెం మరియు త్రిపురాంతకం మండలాలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల -- యర్రగొండ పాలెం వేదికగా జన విజ్ఞాన వేదిక యర్రగొండ పాలెం మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి వక్తృత్వ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం యర్రగొండ పాలెం మండల శాఖ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యర్రగొండ పాలెం మండల యం.ఇ.ఓ పి. ఆంజనేయులు , ప్రభుత్వ ఉన్నత పాఠశాల - యర్రగొండ పాలెం ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బాదరయ్య గార్లు పాల్గొని సందేశాలు ఇచ్చారు. ఈ వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు నీకు నచ్చిన దేశ నాయకుడు, ప్లాస్టిక్ కాలుష్యం -- నివారణలు, ఆహారపు అలవాట్లే ఆరోగ్యాన్ని నిర్ణయిస్తాయి, నీకు నచ్చిన శాస్త్రవేత్త, నేటి విద్యా విధానం వంటి అంశాలపై ప్రభావవంతమైన ప్రసంగాలు చేశారు. ఈ పోటీలకు జడ్జీలుగా పి. రామ కోటయ్య(=ఖ), మరియు బాదరయ్య గార్లు వ్యవహరించి విద్యార్థుల ప్రసంగాలను నిష్పక్షపాతంగా మూల్యాంకనం చేశారు. దీనిలోని భాగంగా యర్రగొండ పాలెం మండల మొదటి బహుమతి - ఏ. మల్లిక - ప్రభుత్వ ఉన్నత పాఠశాల - యర్రగొండ పాలెం, రెండవ బహుమతి టి.పవిత్ర - కృష్ణ వేణి స్కూల్ - యర్రగొండ పాలెం మరియు మూడవ బహుమతి సయ్యద్. ఆషా లీనా - కృష్ణవేణి స్కూల్ - యర్రగొండ పాలెం వారు మరియు త్రిపురాంతకం మండలం మొదటి బహుమతి వై. చరణ్ - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - గొల్లపల్లి, రెండవ బహుమతి కె. శ్రీలత - సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల - దూపాడు మరియు మూడవ బహుమతి డి. హాసిని - సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల - దూపాడు వారు సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్య క్రమం జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె టి సి పాపారాయుడు, మార్కాపురం లీగల్ సెల్ అడ్వైజర్ అడ్వకేట్ అశోక్ నాయక్ మరియు మిత్ర బృందం అధ్యక్షతన జరిగింది. వక్తలు మాట్లాడుతూ, ఇలాంటి వక్తృత్వ పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, శాస్త్రీయ దృక్పథం మరియు సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని జన విజ్ఞాన వేదిక యర్రగొండ పాలెం నియోజక వర్గ శాఖ నాయకులు పేర్కొన్నారు.

# భగవంతుడితో ఆటలు... వైసీపీ పతనానికి బాటలు : ప్రత్తిపాటి

## పెద్దల సభలో వైసీపీ సభ్యుల వ్యవహారశైలి...
## ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ
## ప్రజాస్వామ్యమనే పచ్చని పైరుకు పట్టిన చీడపురుగు వైసీపీ



**చిలకలూరిపేట ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):**"ప్రతిపక్ష హోదా కోసం మంకుపట్టు పడుతూ... అసెంబ్లీకి దుమ్మా కొడుతున్న జగన్, ప్రజాసమస్యలపై పోరాటానికి అవకాశం ఉన్న శాసనమండలిని కూడా తన చౌకబారు, దిగజారుడు రాజకీయాలకు వేదికగా మారుస్తున్నాడు. నేడు మండలిలో వైసీపీ సభ్యుల ప్రవర్తన, వ్యవహారశైలి ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా మిగులుతుంది. చేసిన మహాపాపాలను కప్పిపుచ్చుకునేందుకు ఏకంగా భగవంతుడితో ఆటలు ఆడే దుస్థితికి దిగజారిన వైసీపీ... తన పతనానికి తానే బాటలు వేసుకుంటోంది.. అధికారంలో ఉన్నప్పుడు చట్టసభలను బూతులు.. అసభ్యతకు...అశ్లీలతకు వేదికగా మార్చిన వైసీపీ.. నేడు కూడా అదే పంథాను అనుసరించడం దురదృష్టకరం. ప్రజలు 11 సీట్లతో సత్కరించినా జగన్ అహంకారధోరణి, వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పెడధోరణి మారలేదు. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్లన్నట్టు జగన్ తన దురుద్దేశాలు, దుర్మార్గాలను కూటమిప్రభుత్వంపై నెట్టే ప్రయత్నాలు చేస్తూ, ప్రజలతో ఛీ కొట్టించుకుంటున్నాడు. ప్రెస్ మీట్ల పేరిట అనుకూల మీడియా ముందు గంటలు...గంటలు అబద్ధాలు, అసత్యాలు చెప్పడం.. వాటిని ఏదో ఒకరూపంలో ప్రజల్లోకి వెళ్లేలా చేయాలనే కుట్రపూరిత ఆలోచనలతో తన పార్టీసభ్యులతో చట్టసభల్లో వెర్రిమొర్రి వేషాలు వేయించడం జగన్ కు అలవాటుగా మారింది.

**ప్రజాస్వామ్యమనే పచ్చని చెట్టుకు పట్టిన చీడపురుగు వైసీపీ**

బడ్జెట్ పై అసెంబ్లీకి వచ్చి మాట్లాడే ధైర్యం లేని పార్టీ అధినేత... పెద్దల సభలో దేవుడిని అవమానిస్తూ వైసీపీ సభ్యుల పిల్లచేష్టలు చూశాక, ఆ పార్టీ ప్రజాస్వామ్యమనే పచ్చని పైరుకు పట్టిన చీడపురుగనే చెప్పాలి. ప్రజలకు తనకిచ్చిన 11 స్థానాల ఓటమి తాలూకా నిరుత్సాహం, నిర్వేదాన్ని కప్పిపుచ్చుకోవడానికే జగన్ చంద్రబాబు, పవన్, లోకేశ్ లపై నేలబారు విమర్శలు చేస్తున్నాడు. ప్రభుత్వ నిర్ణయాలు.. పాలనాంశాల కంటే తన అబద్ధాలు. అసత్యాలు, ప్రభుత్వం, ప్రధాన నాయకులపై చేసే విమర్శలే జనంలో నానాలన్న లక్ష్యంతోనే జగన్ ప్రెస్ మీట్ల పేరుతో నోటికొచ్చిన అబద్ధాలు చెబుతున్నాడు. అసెంబ్లీలో తాను చెప్పేదే ప్రభుత్వం వినాలంటాడు.. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానంటాడు.. .. మీడియా సమావేశాల్లో కూడా తాను మాట్లాడేదే విలేకరులు వినాలంటాడు.. ప్రశ్నించేవారిని దూరం పెడతాడు.. . తనకే అందరూ సమాధానం చెప్పాలి..తానెవరికీ చెప్పనంటాడు.... ప్రజాస్వామ్యంలో ఇదేం వైఖరో జగనే సమాధానం చెప్పాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి శుక్రవారం ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెంలోని 133 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మతులు కారణంగా ఉదయం 09 గంటల నుండి సాయంత్రం 05 గంటల వరకు అంతరాయశీ ఉంటుంది.అలాగే ఎర్రగొండపాలెంలోని సబ్ స్టేషన్ లో టౌన్ ఫీడర్ పరిధిలో కొత్తపల్లి, చెర్లోపల్లి తండ, అలాగే మార్కాపురం రోడ్ లోని ఇండియన్ పెట్రోల్ బంకు నుండి కొత్తగా పాలకేంద్రం మరియు బోయల పల్లి ఫీడర్, చాలమడుగు ఫీడర్, పందివానిపల్లి ఉదయం 9 నుండి 04 గంటల వరకు మరియు పుల్లలచెరువు మండలంలోని ముటుకుల సబ్ స్టేషన్,సిద్దన పాలెం సబ్ స్టేషన్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది.కావున వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ఏ.ఈ తెలిపారు.

# గెడ్డలో మునిగి విద్యార్థి మృతి



**జి.మాడుగుల, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల ఈఎంఆర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కిలో ఆల్బర్ట్ ఫిలిప్స్ గెడ్డలో పడి మృత్యువాత పడిన ఘటన చోటుచేసుకుంది. పాఠశాలలో హాజరైన విద్యార్థి, మరో ఇద్దరు విద్యార్థులు కలిసి జి.మాడుగుల పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న గెడ్డలో స్నానానికి వెళ్ళారు. ముగ్గురు ఈత కొడుతుండగా ఫిలిప్స్ అనే విద్యార్థి గెడ్డ మధ్యలోకి వెళ్ళాడు. అక్కడ బురదతో కూడిన ఊబిలో చిక్కుకున్నాడు. తోటి స్నేహితులు కాపాడే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. విషయాన్ని పాఠశాల యాజమాన్యానికి తెలిపారు. కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసి మృత దేహాన్ని బయటకు తీశారు. పోలీసులకు పిర్యాదు చెయ్యడంతో మృతదేహాన్ని జి.మాడుగుల ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోస్టుమార్టం నిమితం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై తండ్రి కిలో నరసింహమూర్తి మాట్లాడుతూ పాఠశాలకు వెళ్లి చదువుకుంటున్న నా కుమారుడు మరణానికి గల కారణాలు చెప్పాలని, మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తండ్రి ఇచిన పిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాం పడాల్ తెలిపారు.

# తహసీల్దార్ కార్యాలయాలలో పనిచేయుచున్న మీసేవ ఆపరేటర్లను యధావిధిగా కొనసాగించాలి



**ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయంలలో పనిచేయుచున్న మీసేవ ఆపరేటర్లను యధావిధిగా కొనసాగించాలని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ గారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తహసిల్దార్ కార్యాలయంలలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటుగా పనిచేస్తూ, తహసీల్దార్ కార్యాలయాలకు వెన్నెముకలా ఉన్నటువంటి మీసేవ ఆపరేటర్లను తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గౌరవ తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ శ్రీ లచ్చిరెడ్డి గారి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలలో పనిచేయుచున్న మీసేవ ఆపరేటర్ల అందరికీ అంత మేలు జరుగుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు.తహసిల్దార్ కార్యాలయాల్లో పనిచేయుచున్న మీసేవ ఆపరేటర్లకు గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పూర్తిగా తమ మద్దతును తెలుపుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# కేజీబీవీ విద్యాలయంలో విద్యార్థులకు రక్త పరీక్షలు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ప్రిన్సిపాల్ ఎస్ తిరుమలదేవి అధ్యక్షతన వెంకటాద్రిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి చంద్రశేఖర్,షేక్ నాయబ్ రసూల్ ఆదేశాల మేరకు శుక్రవారం 282 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఉచిత మెడికల్ క్యాంపు కూడా నిర్వహించారు. అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ పి ఆంజనేయులు,సి హెచ్ ఓ లు పి రేణుక, ఎన్ మల్లిక, కే రమ్య మానస, హెల్త్ సూపర్వైజర్ కే కోరికమ్మ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో మొక్కలు నాటిన పూర్వపు విద్యార్థులు



**మాచవరం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** మాచవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో 1991 -1992 నాటి పదవ తరగతి పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో హైస్కూల్లో మొక్కలను అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ కు ఈ మొక్కలు మరియు వృక్షాలను అందజేశారు ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థి చెవుల హనుమంతరావు రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు గ్రీనరీ డెవలప్మెంట్ చేసే కార్యక్రమాల్లో భాగంగా సుమారు 70 మొక్కలను అందజేశామని నీటిలో దేవతా వృక్షాలు తలసాయాన్ని ఇచ్చే వృక్షాలు నీడనిచ్చే చెట్లు అందాలు ఇచ్చి పుష్పాల వృక్షాలను అందజేశామన్నారు మాచవరం గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు అలాగే పాఠశాల ఉపాధ్యాయులు కూడా స్వయంగా మొక్కలు నాటారు ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ మొక్కల యొక్క సంరక్షణ బాధ్యత ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని వృక్షో రక్షతి రక్షితః అన్నారు తమ పాఠశాలలో ఎన్ని మొక్కలు నాటకం ఎంతో ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు పూర్వపు విద్యార్థిని అభినందించారు ఈనెల 22వ తేదీన మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో పూర్వపువిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం కూడా ఉంటుందని పూర్వపు విద్యార్థి హనుమంతరావు రామకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీవాసులు పాల్గొన్నారు

# మంగళగిరి "బీసీ సింహ గర్జన" సభకు భారీగా తరలిరావాలి




**యర్రగొండపాలెం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** బీసీవై అధినేత బోడ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జరిగే సభను విజయవంతం చేయాలి ఎర్రగొండపాలెం నియోజకవర్గ బీసీలకు పులిమి ఆత్మరాములు పిలుపు బీసీవై (భారత చైతన్య యువజన) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బోడ రామచంద్ర యాదవ్ గారి ఆధ్వర్యంలో మంగళగిరిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న 'బీసీ సింహ గర్జన' భారీ బహిరంగ సభకు ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని బీసీ సంఘాల నాయకులు, బీసీ వర్గాలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పులిమి ఆత్మరాములు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... బీసీల హక్కుల సాధన, రాజకీయ, సామాజిక సాధికారతే లక్ష్యంగా శ్రీ బోడ రామచంద్ర యాదవ్ గారి నాయకత్వంలో ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల గొంతుకను బలంగా వినిపించడానికి, రాజ్యాధికారం దిశగా బీసీలు ఐక్యంగా అడుగులు వేయడానికి ఈ సభ ఒక ప్రధాన వేదిక కానుందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పల్లెపల్లెనా ఉన్న ప్రతి బీసీ బిడ్డ, యువత, మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి, మంగళగిరిలో జరిగే ఈ 'బీసీ సింహ గర్జన' సభను విజయవంతం చేసి బోడ రామచంద్ర యాదవ్ గారికి అండగా నిలవాలని పులిమి ఆత్మరాములు కోరారు

# ముద్రగడని మర్యాదపూర్వకంగా కలిసిన కేదరశెట్టి నాగేశ్వరరావు



**రౌతులపూడి (ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం రౌతులపూడి గ్రామానికి చెందిన కేధరశెట్టి నాగేశ్వరరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులైనారు ఈ సందర్భంగా ఈరోజు కిర్లంపూడిలో మాజీ మంత్రివర్యులు వైఎస్ఆర్సీపీ పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం ను ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ శ్రీ ముద్రగడ గిరిబాబు ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు కదరశెట్టి నాగేశ్వరరావు ను ముద్రగడ పద్మనాభం శాలువాతో సత్కరించి నూతన పదవిలో మరింత ఉత్సాహంతో పని చేయాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా గిరిబాబు ఈ నియామకం పార్టీ బలోపేతానికి మరియు వాణిజ్య విభాగం అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ లక్ష్మిశివకుమార్ తుని పెద్దాపురం పరిశీలకులు వాసిరెడ్డి జమీల్ రౌతులపూడి మండల జడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి రౌతులపూడి గ్రామ ఉపసర్పంచ్ వాసిరెడ్డి భాస్కరరావు గుమ్మరేగుల సర్పంచ్ రాపర్తి రామకృష్ణ ఎస్ పైడిపాల ఎంపిటిసి రాయి ప్రసాద్ మాజీ జెడ్పిటిసి చెన్నాడ సత్తిబాబు ములగపూడి మాజీ ఎంపీటీసీ అంకంరెడ్డి సతీష్ గొల్లు వెంకటరమణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# యర్రవరం సచివాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన పై అవగాహన



**ఏలేశ్వరంఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి సూచనలతో బాల్య వివాహలు నిర్మూలన దిశగా చేపట్టిన అవగాహన సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ జి చక్రవేణి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ముక్త భారత్ 100 రోజులకార్యక్రమంలో భాగంగా యర్రవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలొ ముందుగా బాల్యవివాహాల నిర్మూలల ప్రతిజ్ఞను చేపట్టారు. బాల్య వివాహాలు నిర్మూలించే దిశగా గ్రామంలో కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలో బాల్య వివాహం దిశగాఆలోచించే కుటుంబాన్ని కలిసి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు సూపర్వైజర్ చక్రవేణి మాట్లాడుతూ బాల్య వివాహల నిర్మూలన కమిటీ సభ్యులకు ముందుగా అభినందనలు తెలిపారు. గ్రామంలో బాల్య వివాహ నిర్మూలన దిశగా ఈ కమిటీ పని చేయాలని వారు కోరారు. బాల్యవివాహాల వల్ల ముఖ్యంగా మహిళలు అనారోగ్యం గురవుతారని, అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు ప్రజలకు తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ టీచర్స్, ఎస్ ఎల్ వి నాగమణి, టి అనంతలక్ష్మి, ఎన్ అమ్మాజి, ఎమ్ జ్యోతి, పి చంద్రావతి, కే బుజ్జమ్మ, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య,ఆశ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

శనివారం 21-02-2026

## మోటార్ సైకిల్ పై దూసుకొచ్చిన కారు యువకుడికి తీవ్ర గాయాలు



**కాట్రేనికోన ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** చెయ్యేరు పంచాయతీ పరిధిలో ఆర్ అండ్ బి ప్రధాన రాహదారిపై స్విఫ్ట్ కారు టైర్ పంనక్చర్ అయ్యి మోటార్ సైకిల్ పై దూసుకువచ్చి పది మీటర్లు యువకుడికినీ, బైక్ నీ లాక్కుని వెళ్లడంతో యువకుడికి తీవ్ర గాయాలు. యువకుడు కాట్రేనికోన మండలం రామస్వామి తోటకు చెందిన నల్లా జాకబ్ 19 సంవత్సరాలు ఇతను అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

## నూతన పెన్షన్లను మంజూరు చేయాలి



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** పెండింగ్ లో ఉన్న వికలాంగుల పెన్షన్ దరఖాస్తులను పరిశీలించి నూతన పెన్షన్లను మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వికలాంగుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి. పెద్ద పాలంకయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ నూతన పెన్షన్లకు దరఖాస్తు చేసుకునేందుకు గ్రామ సచివాలయాల్లో ఆప్షన్ అందుబాటులోకి తేవాలన్నారు. వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఇంద్రధనుస్సు పేరిట ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 7 వరాలను తక్షణమే అమలు చేయాలని కోరారు.ఒక్కొక్క నియోజకవర్గానికి 30 మోటారైజ్ డ్ స్కూటీలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 1095 జి. ఓ ప్రకారం వికలాంగులకు బంజరు భూములు పంచాలని, వికలాంగులకు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు 7 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. అలాగే వికలాంగుల కు 7 వ తరగతి ప్రామాణికంగా నిరుద్యోగ భృతి కల్పించాలన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి. పెద్ద పాలంకయ్య మాట్లాడుతూ 2016 వికలాంగుల చట్టం పటిష్టంగా అమలు చేయాలని, వికలాంగులకు ప్రతి గ్రామ పంచాయతీ లో పక్కా గృహలను మంజూరు చేసి వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కనమాల. కోటేశ్వరరావు, వి హెచ్ పి యస్ నాయకులు మన్నెం.ప్రభాకర్, ఆవుల. శ్రీను, షేక్. నాసర్ వలి, షేక్. సైదవలి, తెల్లమేకల. నారాయణ రాజు యాదవ్, బి. గోపి తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ మీడియా మిత్రులతో ఆత్మీయ కలయక



**రౌతులపూడి ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు కిర్లంపూడిలోని మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం స్వగృహం నందు ప్రింట్ ఒ ఎలక్ట్రానిక్ మీడియా ఆత్మీయ కలయిక నిర్వహించారు ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో రౌతులపూడి మండలశీ మరియు అన్నవరం గ్రామం ప్రింట్ ఒ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో గిరిబాబు సమావేశమయ్యారు ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం మీడియా సహకారం అందించాలని తెలియజేసారు

## నంద్యాల జిల్లాలింగాల గట్టు ప్రాంతానికి చెందిన టిడిపి నాయకుడు పై దాడి పరామర్శించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి





**శ్రీశైలం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా లింగాల గట్టుకు చెందిన టిడిపి వ్యక్తి పోలయ్య బూత్ కన్వీనర్ గా టిడిపికి ముఖ్యపాత్రుడుగా పనిచేస్తున్న వ్యక్తిని వైసిపి కి చెందిన కొందరు వ్యక్తులు శ్రీ లక్ష్మీ మాత గుడి సమీపంలో ఇతనిపై దాడి చేయడం జరిగిందని ఆ వ్యక్తి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వద్దకు వస్తూ ఉండగా వైయస్సార్సీపీకి చెందిన ముఖ్య వ్యక్తులు నాపై దాడి చేయడం జరిగిందని బూత్ కన్వీనర్ పోలయ్య పై ముడి శ్రీను అనే వ్యక్తి టిడిపి పార్టీకి సన్నితంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి సన్నితంగా ఉంటున్నారని కక్ష కట్టి వైసిపి కి చెందిన నాయకులు ఇలా దాడి నేను ఒక్క వ్యక్తిగా ఉండటం చూసి నాపై నాపైచేయడం కరెక్టు కాదు అని పోలయ్య బూత్ కన్వీనర్ తెలపడం జరిగింది విషయంలోకి వెళ్తే ముడి శీను అనే వ్యక్తి కొంతమంది రౌడీ మూకాలను పెట్టుకొని నాపై అమానుషంగా దాడి చేయడం దుర్మార్గమని పోలయ్య తెలిపారు ఆ వ్యక్తులు ను బయటకు తీసి దీనిపై సమగ్ర విచారణ జరిపి అసలేం జరిగిందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి ఈ వ్యక్తికి సామర్థ్యం లేక కొంతమంది రౌడీ మూకలను కలుపుకొని నాపై దాడి చేయడం కరెక్ట్ కాదని తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి, పోలయ్య మీడియాకు తెలిపారు,,,,,

## ఆడపిల్లలు అగత్యాలను ఎదుర్కోవడానికి.. శక్తి టీం





**గోకవరం ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఉత్తర్వులు ప్రకారం నాత్ జోన్ డీఎస్పీ వారి ఆధ్వర్యంలో నార్త్ జోన్ శక్తి టీం ఏర్పాటు చేయడమైనది.నార్త్ జోన్ పరిధిలో గల పోలీస్ స్టేషన్ రాజనగరం, సీతానగరం, గోకవరం, కోరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న స్కూల్స్ ,కాలేజీలు, హాస్టల్లో మరియు అంగన్వాడి కేంద్రంలో చంటి పిల్లలకు గుడ్ టచ్ బాడ్ టచ్ మరియు విద్యార్థి విద్యార్థినీలకు పోక్సో గంజాయి డ్రగ్స్ మరియు ఆడపిల్లలపై అగత్యాలు ,లోన్ యాప్లు, సైబర్ నేరాలు వీటిపై అవగాహన సదస్సు ఏర్పాటుచేసి వివరించారు. వివిధ బస్టాప్ లోను, షాపింగ్ కాంప్లెక్స్ లోను అలాగే మహిళలు బస్సులో ప్రయాణం చేసేటప్పుడు ఆటోలో ప్రయాణం చేసేటప్పుడు విలువైన వస్తువులతో వెళ్లేటప్పుడు చుట్టుపక్కన ఎవరు కూర్చున్నారు. వాళ్లని అబ్జర్వ్ చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో వాళ్ళు గుర్తుపట్టే విధంగా ఉండాలని మరియు సందర్భాల్లో చాలా జరుగుతున్నాయని వారికి వివరించి వారికి కూడా గోకవరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆదర్శ స్కూల్ వద్ద అవగాహన కల్పించారు.

## శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న యువ నాయకులు బండారు సంజీవ్



**ఆలమూరు, ఫిబ్రవరి 20(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం పినపళ్ల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న యువ నాయకులు బండారు సంజీవ్ మరియు కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి చేసిన

### మార్చి 16వ తేది నుండి ఏప్రిల్ 1వ తేది వరకు పరీక్షలు

### పరీక్ష సమయం ఉ.9:30 గం.ల నుంచి మ.12:45 గం.ల వరకు

### జిల్లాలో 130 పరీక్షా కేంద్రాల్లో నిర్వహణ

### జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్





**నంద్యాల, ఫిబ్రవరి, 20 (అఖండ భూమి న్యూస్) :** పదవ తరగతి పరీక్షలు నిర్వహణ పకడ్బందీగా నిర్వహించి ఎటువంటి ఇబ్బందులకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిఆర్ఓ ఛాంబర్ లో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఈఓ జనార్దన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ సూర్యమౌళి, జిల్లా ఖజానా అధికారి లక్ష్మీదేవి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 01వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందుకు జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 18,510 మంది, వొకేషనల్ విద్యార్థులు 6,268 మంది, ప్రైవేటు విద్యార్థులు 257 మంది మొత్తంగా 25,035 మంది విద్యార్థులు సజావుగా నిర్వహించడానికి 130 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ను అమలు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లకు డిప్యూటీ తహశీల్దార్లను కేటాయించాలని డీఆర్ఓ ఆదేశించారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించడం జరగదన్నారు. పరీక్షా నిర్వహణ సమయంలో ఎటువంటి ఇబ్బంది తలెత్తిన తక్షణమే సంబంధిత సిబ్బంది పరిష్కరించేలా డిఈఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్:9515185150 ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టి త్రాగు నీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను డిఆర్ఓ సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో తగినంత లైటింగ్ కల్పించాలన్నారు. మాల్ ప్రాక్టీస్కు అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసిఉంచేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు ముగిసిన వెంటనే సమాధాన పత్రాలను తగిన భద్రతతో పోస్టల్ కార్యాలయాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్ శాఖ అధికారులను ఆదేశించారు.

## ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

### ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు పరిహారం త్వరితగతిన మంజూరు చేయాలి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్





**కర్నూలు, ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కు సంబంధించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు ఉపాధి, ఇంటి స్థలం, అర్హత కలిగిన ఇతర ప్రయోజనాలను త్వరితగతిన మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు..ఎస్సీ, ఎస్టీ తదితరులపై అత్యాచారాలు జరగకూడదని, అలాంటివి జరిగితే చట్ట ప్రకారం కేసులు బుక్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ఖచ్చితంగా సివిల్ రైట్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీఓ లను ఆదేశించారు... 2013 నుండి 2025 వరకు పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను పోలీసు అధికారులతో సమీక్షించారు..చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిక అధికారి బి.రాధిక గత సమావేశంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో డివిఎంసి సభ్యులు ప్రస్తావించిన అంశాల పై అధికారులు తీసుకున్న చర్యల గురించి వివరించారు. పారిశుధ్య కార్మికులకి గ్లోవ్స్, ఇతర పరికరాలను అందించండి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం అనంతరం సఫాయి కర్మచారుల సమావేశం నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకి గ్లోవ్స్ , ఇతర పరికరాలను అందించాలని జాయింట్ కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిక అధికారి బి.రాధిక, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేష్, తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో జీడివి ప్రసాద్





**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి పనులను గ్రామంలో జాబ్ కార్డు ఉన్న వారంతా సద్వినియోగ పర్చుకోవాలని ఎంపీడీవో జీవిడి ప్రసాద్ అన్నారు. కొయ్యూరు మండలం బకులూరు పంచాయితీ అంకంపాలెంలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో ప్రసాద్, సర్పంచ్ పొట్టిక శ్రీను, కార్యదర్శి వినోద్ తదితరులు శుక్రవారం తనిఖీ చేశారు. ఉపాధి పథకంతో చేపట్టే పనులు రైతులకు ఉపయోగకరంగా ఉండాలనీ ఎంపీడీవో సూచించారు. ప్రతి ఒక్కరూ 125 రోజులు పనిదినాలు వినియోగించుకోవాలని తెలిపారు. జాబ్ కార్డు ఉన్నవారే విధిగా పనులకు వెళ్ళాలని, వేరే వ్యక్తితో పనులకు వెళితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవటం తప్పదని ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు.

**రెవెన్యూ సర్వేరు పై సచివాలయంలో విచారణ.**

ఇటీవల బకులూరు పంచాయితీ పరిధిలో పనిచేస్తున్న విలేజ్ సర్వర్ లోచల చంద్రావతి పై గ్రామం నుంచి అక్రమాలకు పల్పడుతున్నారనే పిర్యాదు పై ఎంపీడీవో ప్రసాద్ స్థానిక సచివాలయంలో విచారణ నిర్వహించారు. గ్రామ పరిధిలో దాదాపు 20 మంది గిరిజన రైతుల నుంచి భూములు కొలిచే క్రమంలో అవినీతికి పాల్పడ్డారని ఆయా పిర్యాదుదారుల సమక్షంలో స్థానిక సర్పంచ్ పొట్టిక శ్రీనివాస్, పిసా ఉపాధ్యక్షులు కోపూరు లక్ష్మణరావు, పి డి ఓ కే వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సర్వేయర్ చంద్రావతి పై విచారణ చేశారు. ఎవరి దగ్గర అవినీతికి పాల్పడలేదని ఆమె తెలిపారు.ఈ పిర్యాదు పై విచారణ చేసిన ఎంపీడీవో లిఖిత పూర్వకంగా సర్వేయర్ చంద్రావతి నుంచి ఒక లీటరు ను తీసుకొనగా , పిర్యాదుదారుల నుంచి మరో లెటర్ ను తీసుకున్న ఎంపీడీవో ఇక్కడ విచారణ రిపోర్ట్ తో పాటు ఎంక్వరీ రిపోర్ట్ ను పై అధికార్లు కు నివేధిస్తామని ఎంపీడీవో జీవిడి ప్రసాద్ తెలియజేసారు.ఈ విచారణ లో పంచాయితీ సర్పంచ్ పొట్టిక శ్రీనివాస్, టీడీపీ కమిటీ అధ్యక్షులు పొట్టిక అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## బులిపే వారి ఒణీ ఫంక్షన్లో పాల్గొన్న మురళిరాజు







**ప్రత్తిపాడు ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో బులిపే అప్పలరాజు కుమార్తె ఒణీ ఫంక్షన్ లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మురళిరాజు అప్పలరాజు ఏర్పాటుచేసిన దుస్తులు పంపిణీ కార్యక్రమం మురళిరాజు చేతుల మీదగా నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి శివకుమారి ముదునూరి సీతారామరాజు ,కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు తూపాటి బాబ్జి యాళ్ల ఏసు జువ్వల ముసలయ్య రాపా అప్పన్న అంబటి భీమరాజు దడాల నాగభూషణం రాపా రాజేష్ వల్లూరి బాబ్జి మారెళ్ళ అప్పనబాబు జువ్వల రాజు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ ఆడబిడ్డకు మేయర్ పీఠం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ఘన సత్కారం



**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 20. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్నగర్ కార్పొరేషన్ తొలి మేయర్గా ముదిరాజ్ వర్గానికి చెందిన జి. మమత శ్రీనివాసులు ఎంపిక కావడంతో మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికు ముదిరాజ్ సంఘం నాయకులు ఘన సన్మానం నిర్వహించారు. నగరంలోని ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం నాయకులు ఎన్.పి. వెంకటేష్ మాట్లాడుతూ సామాజిక న్యాయ సాధనలో భాగంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి తొలి మేయర్ పదవి దక్కడం చారిత్రాత్మకమని కొనియాడారు. ఇప్పటివరకు అనేక వర్గాలకు అవకాశాలు లభించినప్పటికీ ముదిరాజ్ వర్గానికి ఇలాంటి గౌరవప్రదమైన పదవి దక్కడం ఇదే తొలిసారిగా జరుగుతుండటం విశేషమని అన్నారు. ఈ నిర్ణయానికి ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని, ఇందుకు ముదిరాజ్ సమాజం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైత్రి యాదయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే ముదిరాజ్ వర్గ గౌరవాన్ని మరింత పెంచారని అభినందించారు. మహబూబ్నగర్ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్ మాట్లాడుతూ ఈ నిర్ణయం ద్వారా తమ వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం బలపడిందని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి, యువత సాధికారత కోసం ఎమ్మెల్యే నాయకత్వంలో ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సామాజిక వర్గానికి సమాన అవకాశాలు కల్పించడం తన కర్తవ్యమని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం, మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అన్ని వర్గాలు ఐక్యంగా అభివృద్ధి దిశగా నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, నాయకులు ఆంజనేయులు, రాచాల మురళి, కరిగి ఆంజనేయులు, విరమణ పొందిన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జనార్ధన్, రమేష్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, గంజి శ్రీను, బండ్లగేరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరకట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్న భర్త,అత్త,మామ మరిదిల పై కేసు నమోదుకు సహకరించిన

### – టిఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్




**భద్రాద్రి కొత్తగూడెం,ఫిబ్రవరి 20 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన గాజుల మీనాక్షిని అదనపు వరకట్నం కోసం భర్త అత్తమామలు,మరిది ముగ్గురు కలిసి వేధింపులు గురి చేయడంతో విసికిపోయిన మీనాక్షి భర్త,మామ,మరిదిల పై పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టడం జరిగింది.కేసు పెట్టి ఆరు నెలలు గడిచిన కానీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో బాధితురాలు పెండింగ్ లో ఉన్న ఆ కేసు నిమిత్తం తనకు న్యాయం చేయాలంటూ టిఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ సభ్యులకు తెలియజేయగా వెంటనే స్పందించిన అసోసియేషన్ సభ్యులు టిఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ తర్మంగి మత్య రాజు,నేషనల్ డైరెక్టర్ రావులపల్లి తిరుపతయ్యలకు తెలియజేయడం జరిగింది. వారి ఆదేశాల మేరకు హ్యూమన్ రైట్స్ సభ్యులు శుక్రవారం ఖమ్మం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ లో బాధితురాలు మీనాక్షిని వరకట్నం కోసం వేధించిన భర్త,అత్త,మామ మరిదిల పై వరకట్న వేధింపు కేసు నమోదు అందించడం జరిగింది. కేసు నమోదుకు హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సభ్యులు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి బాధితురాలు మీనా మీనాక్షికి అండగా నిలిచారు.కేసు పూర్వపరాలు పరిశీలించిన స్టేషన్ ఎస్ఐ నాగేశ్వరరావు మరియు సిబ్బంది మీనాక్షిపై వరకట్న వేధింపులకు గురి చేసిన భర్త,అత్త,మామ మరిదిల పై ఎఫ్.ఐ.ఆర్ చేసి నమోదు కాపీని బాధితురాలకు అందించారు. సకాలంలో ఎఫ్.ఐ.ఆర్ చేసిన పోలీస్ శాఖ వారికి మీనాక్షి తల్లితండ్రులు మరియు టిఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ డైరెక్టర్ రావులపల్లి తిరుపతయ్య,సౌత్ ఇండియా చైర్మన్ పూస శ్రీను,ఖమ్మం జిల్లా మహిళ వింగ్ చైర్మన్ రమణకుమారి, రంపచోడవరం నియోజకవర్గ చైర్మన్ రాయిని రమేష్ నాయుడు, మాజీ ఎంపీటీసీ చిన్న అర్జి నాయక్ బాధితురాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.